

ఈ దేశ సౌభాగ్యమంతా

యువజనుల చేతుల్లోనే ఉంది

- సర్దార్ వల్లభాయ్ పటేల్

REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 | సంచిక : 82 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (20-02-2022) | పేజీలు : 12

### పాలనపై పట్టు లేదు...

## రాష్ట్రాన్ని దివాళా తీయిస్తున్నారు

- ఏపీని అంధకారంలోకి నెట్టడానికి జగన్ రెడ్డి కంకణం కట్టుకున్నారు
- అధికారులపై ఈ ముఖ్యమంత్రికి విశ్వాసం లేదు
- మంత్రి పోలీసు అధికారి చొక్కా పట్టుకొంటుంటే ఏం చేయాలి?
- ముఖ్యమంత్రి ఇంట్లోంచే బయటకు రావడం లేదు
- తణుకులో మీడియా సమావేశంలో జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్



**తూర్పు గోదావరి, (జనస్వరం) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టడానికి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి కంకణం కట్టుకున్నారని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. పాలనపై ఏ మాత్రం పట్టులేకుండా, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దివాళా తీయిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర విభజన సమయంలో రూ.92,700 కోట్లు అప్పు ఉంటే ఇప్పుడు రూ.6 లక్షల 70వేల కోట్లకే చేరిందని, సంక్షేమం పేరుతో సామాన్యుడికి తీరని నష్టం జరుగుతుందన్నారు. భారీ స్థాయిలో అప్పులు చేసిన ప్రభుత్వం– కనీస మౌలిక వసతులు కానీ, యువతకు ఒక్క ఉద్యోగం కానీ ఇచ్చిందా అని ప్రశ్నించారు. ప్రభుత్వం విడుదల చేసిన 12 పేజీల శ్వేతపత్రం పూర్తిగా సత్య దూరమన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా పర్యటనలో భాగంగా తణుకులో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ “అధికార యంత్రాంగం గతంలో మీ తండ్రి దగ్గర పనిచేసిన అధికారులు ఒక మంచి మనసుతో ముందుకొచ్చి వాళ్లు కూడా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని మీతో పాటు పని చేస్తుంటే ఆ అధికారులపై ముఖ్యమంత్రి మాత్రం విశ్వాసం చూపడం లేదు. మూడు నెలలకో, ఆరు నెలలకో బదిలీ చేస్తున్నారు. కనీవినీ ఎరుగని రీతిలో ఆర్థికవ్యవస్థను ఛిన్నాభిన్నం చేస్తూ భవిష్యత్ గురించి ఏ మాత్రం ఆలోచించడం లేదు. అధికార యంత్రాంగాన్ని భయపెట్టిస్తున్నారు.

3

### ‘క్రియాశీలక సభ్యత్వ నమోదు’

## విజయవంతం చేయండి

### జనసేన అధినేత పవన్ కల్యాణ్




**అమరావతి, హైదరాబాద్ (జనస్వరం) :** ఈ నెల 21వ తేదీన నమోదు కార్యక్రమం ప్రారంభం కానున్నాయని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. జనసేన పార్టీ ఎంతో ప్రతిష్టత్మకంగా తీసుకున్న క్రియాశీలక సభ్యత్వం కార్యక్రమాన్ని ప్రతి ఒక్క జనసేన నాయకుడు, జన సైనికులు, వీరమహిళలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. 2020 సంవత్సరం సెప్టెంబర్ నెలలో క్రియాశీలక సభ్యత్వం కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. దాదాపు లక్షమందికి పైచిలుకు క్రియాశీలక సభ్యత్వం తీసుకున్నారు. క్షేత్రస్థాయిలో గమనించినట్లు తెలిపారు. పార్టీ కోసం ఎంతో కష్టపడి... అభిమానంతో పని చేసే వారు ముఖ్యంగా యువత ప్రమాదాలకు గురై ఇబ్బందులు పడటం నా దృష్టి వచ్చింది. అలాగే, కొంత మంది జనసైనికులు. ప్రమాదవశాత్తు మరణిస్తున్నారు. ప్రమాదానికి గురైన వారికి, మరణించిన వారి కుటుంబాలకు జనసేన నాయకులు వ్యక్తిగతంగా సహాయం అందించాలని సంకల్పించినట్లు తెలిపారు. ఇవన్ని చూసీ జనసైనికులకు ఏదైనా చేయాలన్న తపనలో పార్టీలోని సీనియర్ నాయకులు, కార్యవర్గంతో మాట్లాడి బీమా పథకాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. ఇందుకోసం ప్రేమియం కోసం రూ.కోటి నిధిని అందించినట్లు తెలిపారు. ఈ కార్యకమాన్ని జనసైనికులు పెద్ద ఉద్యమంలా చేపట్టాడు. లక్ష మందికి పైగా సభ్యత్వాలు నమోదయ్యేలా కృషి చేశారు. ఇప్పటి వరకు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయిన 23 మంది జనసైనికుల కుటుంబాలకు రాజకీయ వ్యవహారాల కమిటి చైర్మన్ నాదెండ్ల మనోహార్ బీమా చెక్కులు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మన కోసం తపన పడే వ్యక్తులు, కుటుంబాలకు అండగా ఉండాలని చేపట్టి, దీనిని ప్రతి ఒక్క జనసేన నాయకుడు, జనసైనికుడు, వీరమహిళలు ముందుండి నడిపించాలని కోరారు. ప్రతి నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో క్రియాశీలక సభ్యత్వాలు నమోదయ్యలా కృషి చేయాలని ఆయన కోరారు.



## ధర్మవరం డివిజన్ ను కొనసాగించాలి

### జనసేనపార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర

**ధర్మవరం (జనస్వరం) :** ధర్మవరంలో రెవెన్యూ డివిజన్‌ను కొనసాగించాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ధర్మవరం ఇంచార్జ్ చిలకం మధుసూదన్ రెడ్డి నిరసన పాదయాత్రను ధర్మవరం పట్టణంలో పెద్ద ఎత్తున చేపట్టారు. ఈ నిరసనకు మద్దతుగా అనంతపురం జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ విచ్చేసి మద్దతు తెలిపారు. మధుసూధన్ మాట్లాడుతూ ఏడు దశాబ్దాలుగా ఉన్న ధర్మవరం రెవెన్యూ డివిజనను రద్దు చేసి కొత్త జిల్లాల పునర్విభజనలో భాగంగా కొత్తగా ఏర్పాటు కానున్న పుట్టపర్తి రెవెన్యూ డివిజన్‌లోకి విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. 1953లో ధర్మవరం రెవెన్యూ డివిజన్ ఏర్పడింది. ధర్మవరం, పెనుకొండ, కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాల పరిధిలోని

2

బాలాజీ జిల్లా వద్దు - తిరుపతి జిల్లా ముద్దు 4 లో...

హిజాబ్ ధరించడం ముస్లిం మహిళలకు చాలా గౌరవం 5 లో...



# ఉచిత పథకాలు, తాయిలాలతో అభివృద్ధి సాధ్యమా?

ఉచిత పథకాలు, తాయిలాలుతో అభివృద్ధి సాధ్యమా? ప్రజల జీవన ప్రమాణాలు పెంపుదల సామాజిక అభివృద్ధి సాధన, వ్యక్తిగత అభివృద్ధి కోసం ప్రభుత్వాలు దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పథకాలు ప్రవేశ పెట్టాల్సి ఉంది. ప్రభుత్వం ప్రజాకర్షణ కోసం దాని ఖజానాని దివాళా తీయించడం ఈరోజుల్లో ఎక్కువ అయిపోయింది. పండిట్ నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడు ప్రాజెక్టులు, విద్యుత్, రహదారులు ఏర్పాటు కార్యక్రమాలు చేపట్టడం వలన నేడు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ప్రతీ రాష్ట్రంలో సాగునీరు, త్రాగునీరు కొరత లేకుండా ఉంది. ఆంధ్ర రాష్ట్ర ఉమ్మడి ముఖ్యమంత్రి గా భాధ్యతలు చేపట్టిన ప్రకాశం పంతులు ప్రాజెక్టులను ఆధునిక దేవాలయాలుగా అభివర్ణించి ప్రకాశం బ్యారేజీ, ధవళేశ్వరం ఆనకట్ట వంటి నిర్మాణాలు చేపట్టి రాష్ట్రాన్ని సుభిక్షం చేశారు. ఇందిరా గాంధీ హయాంలో "గరీబి హటావో" నినాదంతో ప్రవేశ పెట్టి 20 సూత్రాల పథకం వల్ల ప్రజలు విద్యా, ఆర్థిక, సామాజిక రంగాలలో గణనీయమైన పురోభివృద్ధి సాధించారు.

ఇక మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు అప్పటి సామాజిక పరిస్థితులు దృష్టిలో ఉంచుకొని 1983 లో అధికార పగ్గాలు చేపట్టిన ఎన్టీఆర్ కూడు, గుడ్డ, నీడ కల్పనలో భాగంగా కిలో 2 రూపాయలకే బియ్యం, జనతా వస్త్రాల పథకం, ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం ప్రవేశ పెట్టి అందరి మనస్సులో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు. తరవాత చంద్రబాబు నాయుడు, వైఎస్సార్ ఉచిత పథకాలకు తెరతీశారు. చంద్రబాబు హయాంలో రంజాన్ తోఫా, సంక్రాంతి కానుకలు ఇతర వర్గాల వారికి ఉచిత కానుకలు అందజేశారు. ఈ పథకాలను డీలర్లు సొమ్ము చేసుకున్నారనే అభియోగం ఉంది. కావలసినవి తోఫాలు, కానుకలు కావు వేళకు నాణ్యమైన సరుకులు. కావాల్సినవి పసుపు కుంకుమ కాదు, ప్రజల కోసం అభివృద్ధి పనులు కావాలి.

ఇక వైఎస్ ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకం పేదలకు వరమే అయినా, ఈ పథకం అమలులో అనేక లోపాలు ఉండడంతో ఆసుపత్రుల యాజమాన్యాలు సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. "పేరు గొప్ప ఊరు దిబ్బ" అన్న చందంగా పథకాలకు తండ్రి, కొడుకుల పేర్లు పెట్టుకుని, ప్రజల సొమ్ము ప్రయివేటు పరం చేస్తున్నారు. ఇక ప్రస్తుత ప్రభుత్వం చాలా ఉచిత పథకాలను ప్రవేశ పెట్టింది. అమ్మఒడి, చేయూత, వృత్తి దారులకు, కళాకారులకు చేయూత, పింఛన్లు పెంపుదల, రైతు భరోసా వంటి పథకాలు మంచివే. అయితే ఈ పథకాలకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నప్పుడు పూర్తి స్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించాలి.

ఈ ఉచిత పథకా లు, తాయిలాలు కోసం ప్రభుత్వం, మౌలిక సదుపాయాల కోసం, విద్య కోసం, వివిధ కార్పొరేషన్ల నుండి నిధులను బదిలీ చేసుకుంటుంది. పైగా ఇచ్చే తాయిలాలు కూడా తమ వారికే లబ్ధి చేకూరే విధంగా, తమకి అక్కరలేని వర్గాలకు అందకుండా పక్షపాత ధోరణి తో వ్యవహరి స్తోంది. తెలియక సామాన్య ప్రజలు మోసపోతున్నారు. ఏపీలో కరోనా వ్యాప్తి మొదలయ్యాక క్షిణించడం మొదలు పెట్టిన ఆర్థిక పరిస్థితిలో ఇప్పటికీ ఏ మార్పు లేదు. అప్ప ట్లో జీతభత్యాలు ఇచ్చేందుకు కూడా డబ్బుల్లేకపోవడంతో సగం చెల్లింపులే చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటికీ దాదాపు అదే పరిస్థితుల్లో ఉంది. కాకపోతే ఆలస్యం



గా చెల్లింపులు పూర్తి చేస్తున్నారు. అయినా రాష్ట్రంలో సంక్షేమ పథకాల పందేరం మాత్రం నిరాటంకంగా కొనసాగుతూనే ఉంది. ఈసారి పింఛన్ ఎప్పుడిస్తుందో తెలియని పరిస్థితి.

"కూసే గాడిద వచ్చి మేసే గాడిదని చెడగొట్టినట్లు" కష్టపడి సంపాదించ కునే వాడికి సోమరి చేసే విధంగా ప్రభుత్వం తాయిలాలు ప్రకటించడం ఆహ్వానించదగ్గది కాదు. విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు కల్పించకుండా దీవెన, కానుకలు ఇవ్వడం ఎంత వరకు సబబు. ఒక చేత్తో ఇచ్చి, మరొక చేత్తో లాక్కోడం విధానాన్ని ప్రస్తుత ప్రభుత్వం పాటిస్తున్న విధానం. ఒక చేత్తో ఇస్తున్నారు మరో చేత్తో లాక్కుంటున్నారు. రైతుకు కావాల్సింది గిట్టుబాటు ధర మరియు సరైన సమయానికి ఎరువులు అనే భరోసా అంతే కానీ ఊరకనే ఇచ్చే సొమ్ము ఏమాత్రం కాదు. రైతుకి ప్రతి సంవత్సరం 7500 ఇస్తున్నాడు. కానీ, గిట్టుబాటు ధర లేక, దళారీల వ్యవస్థతో ఏకరాకు దాదాపుగా 20వేల రూపాయల నష్టపోతున్నాడు. మత్స్యకార భరోసా అని సొమ్ములు ఇచ్చి, డీజిల్ మీద పన్నులు పెంచి ఇచ్చిన సొమ్ము లాగేస్తున్నారు. ఆసరా, భరోసా, కానుక, తోఫా అని పేర్లు పెట్టి ఇచ్చినవన్ని కరెంటు, బస్సు, పెట్రోల్ చార్జీలు పెంచి లాగేస్తున్నారు

నేతన్న హస్తం అని ఇచ్చి, నూలు రేట్లు పెంచి కుడి చేత్తో ఇచ్చి ఎడమ చేత్తో లాగేస్తున్నారు. వాహన మిత్ర పేరుతో రూపాయి ఇచ్చి, పెట్రోల్ చార్జీలు, జరిమానాలతో రెండు రూపాయలు లాగేస్తున్నారు.. వీటి వలన ప్రజలపై చెడు ప్రభావం పడుతుంది,ఎప్పుడు ప్రభుత్వం ఉచితానుచితాలు ఇస్తుందా అని ఎదురుచూస్తు కష్టపడటం మానేసే రోజులు ముందు ఉన్నాయి.వీటి వలన ప్రజలపై చెడు ప్రభావం పడుతుంది. ఎప్పుడు ప్రభుత్వం ఉచితానుచితాలు ఇస్తుందా అని ఎదురుచూస్తు కష్టపడటం మానేసే రోజులు ముందు ఉన్నాయి.

సాధారణంగా ఏ రాష్ట్రంలో అయినా అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమానంగా పరుగులు తీయిస్తామని ప్రభుత్వాలు చెబుతుంటాయి. అయితే వీటి అమల్లో కీలకమైన ఉద్యోగుల జీతభత్యాలను పెండింగ్ లో పెట్టి వాటిని పరుగులు తీయించే దుస్సాహసం ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా చేయదు. ఎందుకంటే ప్రభుత్వ పాలన కానీ, పథకాల అమలు కానీ చేయాలంటే తిరిగి అదే ఉద్యోగులు ప్రభుత్వం కూడా చేయదు. ఎందుకంటే ప్రభుత్వ పాలన కానీ, పథకాల అమలు కానీ చేయాలంటే తిరిగి అదే ఉద్యోగులు తప్పనిసరి కాబట్టి. కానీ ఏపీలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంటోంది. తీవ్ర ఆర్థిక సంక్షోభం ఉన్నా లెక్కచేయకుండా సంక్షేమ పథకాల వైపు ప్రభుత్వం పరుగులు తీస్తుంది. గతేడాది అధికారంలోకి వచ్చేందుకు వైసీపీ ఓటర్లకు ఎన్నో హామీలు గుప్పించింది. వాటన్నింటినీ తూచా తప్పకుండా అమలు చేయాలని ఆదేశాలు ఇస్తున్నారు. ఉన్న వాటికి తోడు నెలకో కొత్త పథకం జాబితాలో వచ్చి చేరుతోంది. హామీ ఇచ్చిన పథకాలకు తోడు ఎప్పటికప్పుడు తోచిందే తడవుగా కొత్త పథకాలను కూడా ప్రకటించేస్తున్నారు. దీంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తలకిందులవుతోంది. ప్రభుత్వం ఇలా ఉచిత పథకాల పేరుతో ధనం వెదజల్లుతుంటే, ఆ మొత్తాన్ని సాధారణ పౌరులే తిరిగి చెల్లించాలి. ఎప్పుడు పన్నులు ధనవంతులే చెల్లించరు, పేదవారు కూడా అగ్గిపెట్టెలు నుండి వజ్రాల వరకు పన్నులు చెల్లించవలసి ఉంటుంది. ఓట్ల రాజకీయం పక్కనపెట్టి డోర్ టూ డోర్ సర్వే నిర్వహించి అర్హులకు పథకాలు అందేవిధంగా ప్రయత్నించాలి.అంతే కాకుండా ప్రజలు సోమరితనం వైపు దృష్టి సారించకుండా బతకడం నేర్చుకునే విధంగా ప్రభుత్వం అవగాహన కల్పించకుంటే ఉచిత పథకాలు అందించే రాష్ట్రాలు "వెనిజులా దేశం"లా మారే ప్రమాదముందని మేధావులు హెచ్చరిస్తున్నారు.

రాజకీయ పార్టీలు ఓటరు యొక్క విధేయత గెలవడానికి ఎన్నికల సమయానికి లేదా ఎన్నికల ముందు ఉచిత పథకాలను ప్రారంభిస్తున్నాయి. ప్రభుత్వాలు దీర్ఘకాలిక ప్రాజెక్టులపై దృష్టి పెట్టాలి అంతే కానీ ఉచిత పథకాలపై కాదు. నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్లానింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్ (NUEPA) వారు కూడా ఉచిత పథకాలు అంత మంచివి కాదు అని పేర్కొన్నారు. దీంతో ఇదంతా ఓ ఫాల్స్ ప్రెస్టేజ్ వ్యవహారంగా మారిపోతోంది. సాధారణ ప్రజలకు అభివృద్ధిని అందించడంలో పార్టీలు, ప్రభుత్వాలు విఫలమవడం "ఫ్రీబీస్" యొక్క దుర్వినియోగానికి దారితీసింది. ఉచిత పథకాల వలన ప్రభుత్వ వ్యయం పెరుగుతుంది. దీని మూలంగా లోటు పెరుగుతుంది. అవసరమైన పనులకు, ప్రాజెక్టులకు నిధులు సరిపోవు. ఉచిత పథకాలు మరియు సబ్సిడీలు అధికంగా ఇస్తే అది పరోక్షంగా ప్రజల దగ్గర ఉండే డబ్బును పెంచుతుంది, ప్రజలు అనవసరంగా డబ్బు ఖర్చు చేయడం ప్రారంభిస్తారు, ఇది డిమాండ్ – సరఫరా అసమతుల్యత గొలుసుకు దారితీస్తుంది, డిమాండ్ పెరుగుతుంది కాబట్టి ధరలు పెరుగుతాయి, ద్రవ్యోల్బణం ఆర్థిక వ్యవస్థకు మంచిది కాదని మనకు తెలుసు.

## ఎడిటోరియల్

ప్రజలకు కావాల్సింది ఉపాధి, నాణ్యమైన సరుకులు, మేలు రకం ఎరువులు, ఉన్నత ప్రమాణాలు కలిగిన విద్య అంతే కానీ ఉచిత పథకాలు, తాయిలాలు కావు.

పురాణాల్లో బాగా ప్రాచుర్యం ఉన్న ఉచితాల గురించి ఒక సన్నివేశాన్ని మీకు వివరిస్తాను. కృష్ణుడు ధర్మరాజుని ఒక రాజ్యానికి తీసుకు వెళ్ళాడు. ఆ రాజ్యం మహాబల చక్రవర్తి పాలనలో ఉండేది. అక్కడ ఒకరి ఇంట్లోకి వెళ్లి నీళ్లు అడిగారు. ఆ ఇంటిలోని ఆమె వారికి బంగారు గ్లాసులో నీళ్లు ఇచ్చింది.

వారు తాగేసాక ఆమె ఆ గ్లాస్ ను బయట విసిరేసింది! ధర్మరాజు ఆమెతో.. ఏంటమ్మా బం గారాన్ని దాచుకోవాలి కానీ ఇలా వీధిలో పడేస్తే ఎలా? అని చెప్పడంతో ఆమె మా రాజ్యంలో ఒక్కసారి వాడిన వస్తువును మళ్ళీ వాడమని బదులు చెప్పి లోనికి వెళ్ళిపోయింది!!! ఆ రాజ్యపు సంపదను గురించి ఆలోచిస్తూ ఆశ్చర్యపోయాడు ధర్మరాజు. ఇక రాజును కలవడానికి ఇద్దరు వెళ్లారు. రాజా.. ఈయన ప్రపంచంలోనే ఎక్కువ ధర్మాలు చేసిన వ్యక్తి. పేరు ధర్మరాజు అని చెప్పాడు. అయినా ఆ రాజు ధర్మరాజు ముఖం కూడా చూడలేదు సరికదా కృష్ణుడితో ఇలా అన్నాడు.

కృష్ణా.. మీరు చెప్పిన విషయం సరే కానీ నా రాజ్యంలో ప్రజలకు సరిపడా పని ఉన్నది, అందరి దగ్గరా సంపద బాగా ఉన్నది, నా రాజ్యంలో అందరికి కష్టపడి పనిచేయడం ఇష్టం, ఇక్కడ బిక్షం తీసుకోవడానికి ఎవరూ సిద్ధంగా లేరు.

అందువల్ల దానధర్మాలకు ఇక్కడ తావులేదు, ఇక్కడ ఎవరికీ దానాలు తీసుకోవాల్సిన అవసరం లేదు.. ఈయన రాజ్యంలో బీదవాళ్లు ఎక్కువగా ఉన్నట్టు ఉన్నారు.. అందుకే అందరూ దానాలు అడుగుతూ వస్తున్నారేమో ఈయన రాజ్యంలో అంతమందిని పేదవారిగా ఉంచినందుకు ఈ రాజు మొఖం చూడాలంటే నేను సిగ్గుపడుతున్నాను అన్నారు! తన రాజ్యస్థితిని తలచి సిగ్గుపడి తల దించుకున్నాడు ధర్మరాజు! సహాయం అనే పేరుతో ప్రజలు అడుక్కుతినేలా మార్చడం.. ఉచితం అనే పేరుతో ప్రజలను సోమరులుగా మార్చిన దేశం ఎప్పటికైనా తల దించుకోవాల్సిందే అని చక్కగా వివరించారు.

By
గణేష్ నాయుడు టంకాల
ట్విట్టర్ ఐడి : @SingleHand_gani

# ధర్మవరం డివిజన్ ను కొనసాగించాలి

(మొదటిపేజీ తరువాయి)

17 మండలాలు దీని పరిధిలో ఉండేవి. 2013లో కళ్యాణ దుర్గం రెవెన్యూ డివిజన్ ఏర్పడటంతో అందులోకి కళ్యాణ దుర్గం, రాయదుర్గం నియోజకవర్గాల మండలాలు వెళ్లాయి. దీంతో ధర్మవరం నియోజకవర్గంలోని ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ, రాప్తాడు నియోజకవర్గంలోని రాప్తాడు, కనగానపల్లి, రామగిరి, చెన్నేకొత్తపల్లి మండలాలతో డివిజన్ కొనసాగింది. ఇటీవల సత్యసాయి జిల్లా ప్రకటనతో అనంతపురం రెవెన్యూ డివిజన్‌లోకి రాప్తాడు, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాలు చేర్చారు. రామగిరి మండలాన్ని కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజన్‌లోకి మార్పు చేశారు.

ధర్మవరం నియోజకవర్గంలోని 4 మండలాలతో రెవెన్యూ డివిజన్‌గా కొనసాగుతుందని అందరూ భావిస్తున్న తరుణంలో డివిజన్ రద్దు చేస్తూ ప్రభుత్వం ఈ ఉత్తర్వులను వెలువరించింది. దీనిని జనసే నపార్టీ తరుపున తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పాలనపై పట్టు లేదు... రాష్ట్రాన్ని దివాళా తీయిస్తున్నారు

(మొదటిపేజీ తరువాయి)

ఉద్యోగులకు హామీలు నెరవే ర్చలేదు. పి.ఆర్.సి.పై వారు నిరసన తెలిపితే పోలీసుల ద్వారా భయ పెట్టి... సమస్యను తానే పరిష్కరించగలను తన దగ్గరకు పిలిపించుకున్నారు. ముఖ్యమంత్రికి పరిపాలనపై ఏ మాత్రం పట్టులేదు. ఇంట్లో నుంచి ఆయన బయటకే రారు. ప్రజల గురించి పట్టిం చుకునే ఆలోచనే లేదు.

**- వాస్తవ దూరమైన డాక్యుమెంట్**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పై పత్రికల్లో వస్తున్న వార్తలు, ప్రతిపక్షాలు చెబుతున్న విషయాలను ఖండిస్తూ ప్రభుత్వం ఇచ్చిన 12 పేజీల డాక్యుమెంట్లో విష యాలు సత్యదూరాలు. వాస్తవానికి దూరంగా ఉంది. నిజాయతీగా లేని డాక్యుమెంట్ ఇది. ఆర్థిక వనరులు ఎలా స్వీకరించారు... ఇంత భారీ స్థాయి లో అప్పులు ఎందుకు చేయాల్సి వచ్చింది... ఎందు కోసం తెచ్చిన అప్పు ఇది... ఆ ప్రయోజనం కోసమే వినియోగించారా అనేది చెప్పలేదు. ఒక రోడ్డు, ఒక ఆసుపత్రి బాగుపడ్డాయా? ఏపీపీఎస్సీ నుంచి ఉద్యో గాలు ఇవ్వలేకపోయారు.

**- దౌర్జన్యంతో ఎంతకాలం పాలన సాగిస్తారు?**

ఉద్యోగులను భయపెడుతున్నట్టే - అందరిపై దౌర్జ న్యంతో పాలన సాగిస్తున్నారు. రండి చూద్దాం ఎం తమందిపై కేసులుపెడతారో... ఈ పాలన ఎంత కాలం సాగుతుందో చూద్దాం. ఈ ముఖ్యమంత్రే ఏళ్ల తరబడి ఉండిపోతాను అనుకొంటున్నారేమో? పోలీసు అధికారులు విధుల్లో ఉంటే మంత్రి చొక్కా పట్టుకొంటే ఏం చేయాలి? బాధ్యతాయుతమైన పదవిలో ఉన్నవాళ్ళు హుందాగా ఉండాలి. అది లోపించింది.

**- మోసపోయామన్న భావనలో మత్స్యకారులున్నారు**

పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీలు, చేసిన వాగ్దానాలు ముఖ్యమంత్రి జగన్ రెడ్డి గారు అధికా రంలోకి వచ్చాక మరిచిపోయారు. అధికారంలోకి వచ్చి మూడేళ్ళు గడుస్తున్నా హామీలు నెరవేరక పోవడంతో మత్స్యకారులు మోసపోయామనే భావనలో ఉన్నారు. అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు మత్స్యకార అభ్యున్నతి యాత్రలో భాగంగా మత్స్యకార గ్రామాల్లో పర్యటిస్తుంటే ప్రతి మహిళ ఇదే చెబుతున్నారు. తీరప్రాంత పల్లెల్లో కనీ సం మంచినీటి సదుపాయం లేదు. కరెంటు లేదు, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. మత్స్యకార గ్రామాలు డంపింగ్ యార్డులుగా మారిపోయాయి.

**- ఒక్క వైసీపీ కార్యకర్తకైనా బీమా కల్పించారా?**

యువతకు ఉపాధి లేక వలసలు పోతున్నారు. అర్హు లైన చాలా మందికి మత్స్యకార భరోసా అందడం లేదు. వేటకు వెళ్లి చనిపోతే రూ.10 లక్షలు ఇస్తా మన్న హామీ కూడా ఎక్కడ నెరవేరడం లేదు. నిడద వోలు, అత్తిలిలో క్రియాశీలక జనసైనికులు ఇద్దరు ఇటీవల చనిపోతే వారికి చెరో రూ. 5 లక్షలు చొప్పున పవన్ కళ్యాణ్ బీమా అందించారు. అధికారంలో లేకపోయినా ఆయన అంత చేస్తు టే... అధికారంలో ఉండి మీరు ఎంత చేయాలి? కనీసంచనిపోయిన ఒక్క వైసీపీ కార్యకర్తకైనా బీమా కల్పించారా? అక్కడే తెలుస్తున్నాయి... మీ నాయ కత్వ లక్షణాలు. ఇంకెంత కాలం అధికార యంత్రా ంగం, వైసీపీ మనుషులను అడ్డుపెట్టుకొని భయ పెట్టి పాలన చేశారు. ఇకపై అది. చెల్లదు. జీవో నెం. 217ను ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించు కోవాలి. ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెం. 217 తో సుమారు 4.5 లక్షల మంది మత్స్యకారుల ఉనికి, ఉపాధి ప్రమాదంలో పడనుంది. వందల ఎకరాల చెరువులు ఉన్న బడా ఆసాములే వాటి హక్కులు దక్కించుకుంటారు. మత్స్య సంపద మీదే ఆధారపడి జీవనం సాగిస్తున్న మత్స్యకారుల జీవి తాలు అన్యాయం అయిపోతాయి.

**- గంటల వ్యవధిలోనే 500 కాల్స్ వచ్చాయి**

మత్స్యకారులు తమకు జరిగిన అన్యాయం, ప్రభు త్వం చేసిన మోసం గురించి చెప్పాలనుకుంటే హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేయండని జనసేన పార్టీ నిన్న సాయంత్రం ఒక టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తే గంటల వ్యవధిలోనే 500 కాల్స్ వచ్చాయి. అర్హులైన వారిని ప్రభుత్వం ఏ విధంగా మోసం చేసిందో వివరించారు. వారు చెప్పిన సమా చారాన్ని, మేము అధ్యయనం చేసిన విషయాలను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తాం. ఈ నెల 20న నరసాపురంలో జరిగే బహిరంగ సభలో వాటి గురించి ప్రస్తావిస్తారు. అలాగే ఆ సమస్యలపై పార్టీ స్థాయిను వివరిస్తామని చెప్పారు.

**- క్రియాశీలక కార్యకర్తలకు రూ.5 లక్షల బీమా**

ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన పార్టీ క్రియా శీలక సభ్యుల కుటుంబాలను నాదెండ్ల మనోహర్ పరామర్శించారు. నిడదవోలు నియోజకవర్గం వడ్లూరు గ్రామానికి చెందిన మేడపాటి దుర్గా ప్రసాద్ ప్రమాదంలో మృతి చెందారు. ఆ కుటుం బాన్ని పరామర్శించి ఓదార్చారు. దుర్గాప్రసాద్ తల్లి కొండమ్మ, తమ్ముడు వీర రాఘవతో మాట్లాడి ధైర్యం చెప్పారు. రూ.5 లక్షల బీమా చెక్ అందజే శారు. తణుకు నియోజకవర్గం అత్తిలికి చెందిన బత్తుల ఉమాకుమార్ ప్రమాదంలో మరణించారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పా రు. ఉమాకుమార్ భార్య స్వాతి, తల్లితండ్రులు పోలేశ్వరి, సత్యనారాయణలను ఓదార్చి రూ.5 లక్షల బీమా చెక్కును అందించారు. ఈ కార్యక్ర మాల్లో పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు కొటికల పూడి గోవిందరావు, పీఏసీ సభ్యుడు చేగొండి సూర్యప్రకాశ్, తణుకు ఇంచార్జ్ విడివాడ రామ చంద్రరావు, ఏలూరు ఇంచార్జ్ రెడ్డి అప్పలా యుడు, రాష్ట్ర కార్యదర్శులు ప్రియా సౌజన్య, గంటసాల వెంకట లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జనసేన నాయకులు ఆత్మీయ సమావేశం



**బాపట్ల, (జనస్వరం) :** నియోజకవర్గంలో జనసేనపార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశ కార్యక్రమంలో మండల కమిటీ ఎన్నుకోబడిన వారికి ప్రమాణపత్రం ఇవ్వటానికి విచ్చేసిన రాష్ట్ర, జిల్లా నాయకులును బైక్ ర్యాలీతో స్వాగతం పలు కుతూ, మూర్తి నగరలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అలాగే జనసేన పార్టీ కార్యాలయం ప్రాంగణంలో జనసేన పార్టీ జెండాను ఆవిష్కరిం చారు. అనంతరం పట్టణంలోని భీమవారిపాలెం ఉన్న వంగవీటి మోహన రంగా విగ్రహానికి పూలమాలవేసి జెండాను ఆవిష్కరించి, అనంతరం తాలిం ఖాన సెంటర్లో పార్టీ జెండాను ఆవిష్కరించి అక్కడనుండి భారీగా ర్యాలీతో కాపు కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన బాపట్ల నియోజకవర్గ కార్యకర్తల ఆత్మీయ సన్మాన సభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజ య్ కుమార్, జిల్లా పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు రాష్ట్ర కార్యదర్శిలు నయూబ్ కమల్, బేతపూడి విజయ శేఖర్ సంయుక్త కార్యదర్శి బండారు రవి కాంత్, జిల్లా ఉపాధ్యక్షులు బిట్రగుంట మల్లిక, జిల్లా ప్రధాన కార్యదర్శిలు, కమ తం విజయ్ కుమారి, నారదాసు రాంప్రసాద్, కొండ్రు కిరణ్, కార్యదర్శి నక్కల వంశీకృష్ణ, జిల్లా పార్టీ కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి, సహాయ కార్య దర్శి నామన వెంకట శివన్నారాయణ, బాపట్ల మండల పార్టీ అధ్యక్షులు మోపర్తి శేషయ్య, కర్లపాలెం మండల అధ్యక్షులు గొట్టిపాటి శ్రీకృష్ణ, పిట్టల వానిపాలెం మండల అధ్యక్షుడు మెండు కార్తీక్, నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రాంతీయతను విస్మరించని జాతీయ వాదమే జనసేన సిద్ధాంతం

### చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత

**మదనపల్లి, (జనస్వరం) :** మదనపల్లి జిల్లా కావా లని మదనపల్లి జిల్లా సాధన జేఏసీ ఆధ్వర్యంలో మదనపల్లెలో 17 రోజులుగా జరుగుతున్న నిరసన కార్యక్రమాలకు జనసేన తరపున మద్దతుగా పాల్గొంటూ బ్రిటీష్ కాలంలోనే మదనపల్లిని జిల్లాకు తగిన అర్హతలు ఉన్నాయని గుర్తించి అప్పట్లోనే సబ్ కలెక్టర్ కార్యాలయం, కోర్టును నిర్మించారు. ఆసియాలోనే అతి పెద్ద టమాటా మార్కెట్ మదన పల్లి నియోజకవర్గంలోని చుట్టుపక్కల గ్రామాల రైతులకు అండగా నిలిచింది. జాతీయ గీతాన్ని రవీ




ంద్రనాథ్ టాగూర్ బెంగాలీ నుంచి ఆంగ్ల భాషలోకి అనువాదం చేసి జాతీయ గీతానికి లయ కట్టిన ప్రదేశం మదనపల్లె బీటీ కళాశాల. అన్ని మౌలిక సదుపాయాలు కలిగి ఉన్న మదనపల్లి చుట్టుపక్కల ఉన్న తంబళ్లపల్లె నియోజకవర్గం, పీలేరు, పుంగనూరు నియోజకవర్గం వారికి చేరువలో ఉంది. కాబట్టి పాలకులకు, ప్రజలకు అన్నివిధాలుగా ఎల్ల వ్పుడూ అనుకూలంగా వాతావరణం వున్న మదన పల్లిని జిల్లా చేయాలని మదనపల్లి జనసేన తరపున జనసేన చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత, జనసైనికులు రామకృష్ణ, మధు, మదనపల్లి నియోజకవర్గం జనసేన నాయకులు, కార్యకర్తలు కోరుకుంటున్నారని దారం అనిత అన్నారు.

## నారీస్వరం

### సంక్షోభంలోకి
# మత్స్యకారుల జీవితాలు

తమ మనుగడ కోసం, జీవనం కొనసాగించటాని ఏదో ఒక పనిని ద్వారా ఆదాయం సంపాదించుకోవడం ఉపాధి. అనాది నుండి కుల వృత్తులు ఆధారంగా ఉపాధి పొందేవారు ఏ రంగానికి చెందిన వారు ఆ పనులను చేస్తూ ఆదాయం మార్గంగా ఎంచుకొని బ్రతుకు తెరువు కొనసా గించేవారు. చదువుకున్న చదువుకు తగ్గ ఉద్యోగాన్ని పొందలేక పోయి నిరు ద్యోగులుగా మిగిలిపోతున్నవారు ఎందరో. ప్రకృతి అందించిన వనరులను ఉపాధిగా మార్చుకొని జీవనం కొనసాగించడం ఒక భాగంగా మారిపో యింది. ఎంత ఆధునికత సాధించినా భూమిని దున్ని, పంటలు పండించనిదే ఆహారం అందదు. అవసరాలను తీరుస్తూ ఆదాయం వచ్చే పనులు చేస్తూ, అవసరాల కోసం నేర్చుకున్న పనులు, కుల వృత్తులు కూడా క్రమేపీ ఆధునిక పద్దతుల్లోకి మారి ఆదాయం అందించే మార్గంగా మారుతు న్నాయి. నేలను నమ్మి రైతులు వ్యవసాయం చేస్తే, నీటిని నమ్మి చేపల వేట చేయటం గంగపుత్రుల జీవితం.

నీటి వనరుల ద్వారా ఆదా యం పొందే ముఖ్యమైన వృత్తి మత్స్యకారులదే. చేపల వేట తప్ప ఇంకేమి చేయలేని వీరు చేపలు పట్టే చెరువులు, కుంటలు సముద్ర తీర ప్రాంతాలలోనే ఎక్కువగా నివసించే వీరు ఆర్థికంగా వెనుకబడి ఉంటారు. ఆర్థిక పరిస్థితిని సొంత పడవలు, అద్దె పడవలు, సముద్రంలో చేపలు పట్టాలంటే మర బోట్లు ఉపయోగించి చేపల వేట చేయాలి. ప్రాణాలకు తెగించి చేపల వేట చేయాలి ఇంతా చేస్తే ఆదాయం అంతంత మాత్రమే ఉంటుంది. దళారీల చేతుల్లో దగా పడటమే పోనీ అధిక ధరకు అమ్ముకునేందుకు దాచుకునే వీలు ఉండ దు. ఎప్పటి చేపలను అప్పుడే అమ్మి సొమ్ము చేసుకోవాలి. నిత్యం నీటితో, నీటిలో దొరికే మత్స్య సంపదను అమ్మి సంపద పొందేది మధ్యవర్తులే. సముద్ర తీరప్రాంతాల్లో వాళ్లు వెళ్లే దూరాన్ని బట్టి చేపల వేట ఉంటుంది. ప్రాణాలను పణంగా పెట్టి నిత్యం పోరాటం చేసే మత్స్యకారుల జీవనం. సముద్రంలో ఆటు పోట్లు లాగే మత్స్యకారుల కారుల జీవితంలో పాట్లు, ప్రయాణం చేసే బోట్లు, మత్స్య సంపద వేట, వాటికోసం జరిగే వేలం పాట లు వ్యాపారంతో ముడిపడి ఉంటాయి. మత్స్య సంపదపై ఆధారపడి జీవి ంచే వారందరూ సొసైటీలలో నమోదు చేసుకునేలా ప్రోత్సాహం ఇచ్చి, చేప పిల్లలను పెంచి మత్స్యకారులకు ఇవ్వటం, క్రమపద్ధతిలో చేపలు పెట్టుకొ నేందుకు వారికి లైసెన్సులు మంజూరు చేసి వారి అభివృద్ధికి, సంక్షేమం కోసం పనిచేయాల్సిన ప్రభుత్వం, మత్స్యకారులు సహకార సంఘాలను నిర్వీర్యం చేసేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నం 217 ఉంది. జలవనరులపై ఆధారపడి జీవించే మత్స్యకారులందరి హక్కులు కాలరాస్తూ సొసైటీల హక్కులను తీసేస్తూ ప్రభుత్వం ప్రభుత్వమే మత్స్య కారులు జీవనోపాధి కోల్పోయేలా ఉత్తర్వులు ఇవ్వటమే కాకుండా గెజిట్ కూడా చేసింది. పర్సెంటేజ్ ఇచ్చి పక్కకు తప్పించి వ్యాపారం చేయాలి అనేది ప్రభుత్వ ఉద్దేశ్యంగా కనపడుతుంది. ఆదాయం పెంచుకోవడం అంటే కష్టజీవుల పొట్టకొట్టి వారి ఆదాయానికి గండి కొట్టటం కాదని ఈ ప్రభుత్వం ఎప్పుడు గుర్తిస్తుందో? సంపద సృష్టించటం అంటే వేరే వారి శ్రమను దోపిడీ చేసి లాక్కోవడం కాదని తెలియట్లేదు. నీటి కాలుష్యాన్ని భరించి, శ్రమను సహించి వేటకు వెళ్లి పూటలు గడుపుకొనే మత్స్యకారులు తమకు ఉన్న జీవనాధారాన్ని కూడా పోగొట్టుకునేలా తెచ్చిన జీవో మత్స్య కారుల జీవితాల్లో చీకటి నింపింది. కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడినట్లు సమస్యలు పరిష్కారం చేసి తమ ఉన్నతికి ఉపయోగపడే కార్యక్రమాలు ప్రభుత్వం చేస్తుందని ఆశ పడిన గంగపుత్రులు జీవితాలను గంగ పాలు చేసింది ఈ ప్రభుత్వం. లైసెన్సులు ఇచ్చి ఉపాధి అవకాశాలు మెరుగు పరచాల్సిన చోట మధ్యవర్తులతో ఇప్పటికే ఆదాయాన్ని నష్టపోతు ంటే ప్రభుత్వమే దళారీగా మారి వ్యాపారం చేస్తాను అనటం శోచనీయం. వంశపారంపర్యంగా చేపల వేటను ఉపాధిగా మార్చుకొని జీవించే వారిని తమ ఉపాధికి దూరం చేసేలా ఆన్లైన్ ద్వారా టెండర్లు తీసుకొని వేలం నిర్వహిస్తే ఎవరి చేతుల్లోకో వీరి జీవితాన్ని ఇచ్చేసినట్లే కదా సొసైటీలు వేలంలో లీజుకు ప్రభుత్వం నుండి తీసుకొనే ప్రక్రియకు మంగళం పాడి నట్లే, ఒక్కో మత్స్యకార సంఘాల్లో వందల మంది ఉంటారు. వారందరి మనుగడ ప్రశ్నార్థకమే మత్స్యకారుల జీవనాధారాన్ని, వారి జీవితాలను అగమ్యగోచరం చేసేలా, సంక్షేమ ప్రభుత్వం అని పేరు చెప్పుకొంటూ ప్రజ లని సంక్షోభంలోకి నెట్టేసి నిర్ణయాలు తీసుకుంటూ పాలన చేయటం ఈ ప్రభుత్వానికి మాత్రమే సాధ్యమయ్యింది.

- టీం నారీస్వరం

## ఆదోనిలో పార్టీలోకి భారీగా చేరికలు



**ఆదోని (జనస్వరం) :** పవన్ కళ్యాణ్ నాయకత్వం జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి ఆదోని ఎస్సీ కాలనీకి, పెద్దతుంబలానికి చెందిన 50 కుటుంబాలు జనసేన పార్టీలోకి చేరారు. ఆదోని జనసేన పార్టీ ఇంచార్జ్ మల్లప్ప ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. ఆయన మాట్లాడుతూ రాజకీయం డబ్బుతో ముడిపడిన వ్యవస్థ అని రాజకీయలవైపు కన్నెత్తి చూడలంటేనే భయపడే వారిని సైతం ఎంతో మంది యువకులకు ఆవకాశం కల్పించిన పార్టీ జనసేన అని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే యువతలో ప్రశ్నించేతత్వం రావాలని, అప్పుడే అవినీతి జరగకుండా పారదర్శకంగా అభివృద్ధి పనులు సక్రమంగా జరుగుతాయని తెలిపారు. పార్టీలోకి చేరిన వారికి జనసేనపార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సురేష్, మహబూబ్, షైక్, అలీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నర్సిపురంలో పార్టీ జెండాను ఆవిష్కరణ




**పార్వతీపురం, (జనస్వరం) :** విజయనగరం జిల్లా పార్వతీపురం నియోజకవర్గం నర్సిపురం గ్రామంలో జనసేన జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి నర్సిపురం జనసైనికుల ఆహ్వానం మేరకు జనసేనపార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి బాబు పాలూరి, జనసేనపార్టీ రాష్ట్ర ఐటీ విభాగ సభ్యులు గేదెల సతీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సిపురం గ్రామ యువత జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి అలాగే గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేయడానికి జనసేనపార్టీ జెండా ఆవిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీరమహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చంద్రగిరిలో పార్టీలోకి చేరికలు

**చంద్రగిరి (జనస్వరం) :** పవన్ కళ్యాణ్ నాయకత్వం జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి చంద్రగిరి నియోజకవర్గం, రామచంద్రాపురం మండలం, టీవిపురం పంచాయతికి చెందిన 150 కుటుంబాలు బీగాల అరుణ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అరుణ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఇప్పటికే చాలామంది జనసేన పార్టీ సిద్ధాంతాలు పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి ప్రతి నిత్యం ఎక్కడో ఒక చోట వందలకొద్దీ పార్టీలో చేరడం శుభపరిణామమని, ఈ చేరికలు చూస్తున్నట్లయితే రాబోయే ఎలక్షన్లలో పవన్ కళ్యాణ్ ఈ రాష్ట్రానికి సీఎం అవ్వడం ఖాయమన్నారు. ప్రతి ఒక్కరు కూడా అహర్నిశలు కష్టపడి పార్టీని బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్ హరీష్ గణేష్ అధ్యక్షతన జరగడం అలాగే గ్రామస్తులు మొత్తం పాల్గొన్నారు.



# బాలాజీ జిల్లా వద్దు - తిరుపతి జిల్లా ముద్దు

- లోగోను ఆవిష్కరణ
- ఇది తిరుపతి ప్రజల ఆకాంక్ష.
- కోరుకునే వాళ్లు అన్ని సోషల్ మీడియాలలో ప్రభుత్వానికి చేరేవరకు షేర్ చేయండి.
- తిరుమల తిరుపతి దేవస్థానం అనేది నానుడి - బాలాజీ టీటీడీ అని పలకరు కదా !
- తిరుపతి జనసేనపార్టీ ఇంఛార్జ్ కిరణ్ రాయల్



**తిరుపతి, (జనస్వరం) :** రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న కొత్త జిల్లాల పేర్లు తదితర అభ్యంతరాలపై సీఎం జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలను అభ్యంతరాలు ఏమైనా ఉంటే తెలపాలని సూచించారు. తిరుపతి జనసేన ఇంచార్జ్ కిరణ్ రాయల్ మాట్లాడుతూ తిరుపతి స్థానికుడిగా నడుం బిగించి తిరుపతి జిల్లా కావాలంటూ పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. సీఎంకి తెలిసే విధంగా అన్ని సోషల్ మీడియాలలో, జనసంద్రంతో కలిసి విద్యార్థులు తయారు చేసిన ఆకర్షణీయమైన లోగోతో తిరుపతి జిల్లా కోరుకుంటున్న పీపుల్స్ కోసం ఏర్పాటు చేశామని తెలిపారు. కాలేజీ స్టూడెంట్స్ సుమన్ బాబు, బలరాం, రమేష్ రెడ్డి, కిషోర్, బాల, నరేష్, మనోజ్, కిషోర్ రెడ్డి, చరణ్ రాయల్, షరీఫ్, గోపి స్వామి, బాలాజీ తదితరులతో కలిసి వెల్లడించారు. స్థానిక తిరుపతి ప్రెస్ క్లబ్ లో మీడియా మిత్రులు మధ్య ఆకర్షణీయమైన లోగోను విడుదల చేశారు. అనంతరం కిరణ్ మాట్లాడుతూ రాజకీయ పార్టీతో సంబంధం లేకుండా తాము శాంతియుతంగా తిరుపతి జిల్లా పేరు కోసం నడుం బిగించి ప్రజలతో మమేకమవుతున్నామన్నారు. తిరుపతి సిటిజెన్స్ పేరుతో అలిపిరి గరుడ, కాళహస్తి, శ్రీహరికోట, శ్రీ సిటీ తదితర ముఖ్య ప్రదేశాలను కలుపుకుని తిరుపతి ఇట్సల్ఫ్ ఏ బ్రాండ్ డోంట్ చేంజ్ ఇట్స్ నేమ్, అనే ఆకర్షణీయమైన లోగోతో లోతుగా అర్థమయ్యే రీతిలో ప్రెస్‌క్లబ్‌లో వారి మనోభావాలను వ్యక్తం చేశారు. వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్ తదితర అన్ని సోషల్ మీడియాలలో తిరుపతి జిల్లా పేరును కోరుకునే వారంతా ఒక్క క్లిక్కుతో వారి అభిప్రాయాన్ని ప్రపంచానికి తెలిసేలా చేయాలని కోరారు.

## భూమి కోసం ధర్నా చేస్తున్న దళితులకు మద్దతుగా జనసేన పార్టీ



**భైంసా, (జనస్వరం) :** 11 రోజులుగా భూమి సాగు కోసం భైంసా మండల మహగం గ్రామ దళితులు చేస్తున్న ధర్నాకు జనసేన పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు సుంకెట మహేష్ బాబు మద్దతు పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దళితులకు మూడు ఎకరాల భూమినీ ఇస్తానని చెప్పి కొందరూ అనర్హులకు, రాజకీయ అండతో భూమిని ఇచ్చి మిగితా దళిత కుటుంబాలకు అన్యాయం చేశారు. కాబట్టి వాళ్ళు ప్రభుత్వ భూమి 218 గల సర్వేలో సాగుచేస్తామని వెళ్తే అడ్డుకుంటున్నారు. సాగు చేయాలనే భూమిలో ఇప్పటికే కొందరు ప్రభుత్వాన్ని మోసం చేసి పట్టాలు చేసుకున్నారు. ఆ భూమిపై కొందరి దళారుల కన్నుపడి అన్యాక్రాంతమవుతుందని తెలిపారు. దాన్ని కాపాడాలని, ఎన్నో సంవత్సరాలుగా ఒక్క గుంట భూమి లేక ఇక్కడే నివసిస్తున్న వీరికి మాత్రం భూమి ఇవ్వడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని సంవత్సరాలుగా అధికారుల చుట్టూ తిరిగిన ఎవరు పట్టించుకోలేదన్నారు. కాబట్టి ప్రభుత్వ భూమిలో దున్నుకొని పంట సాగుచేసుకోవడానికి అన్ని అర్హతలు వున్న వీరికి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. వీరి పోరాటానికి దళిత సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు మద్దతుగా వుండాలని కోరుతూ ఆందోళన తీవ్ర స్థాయిలోకి వెళ్ళక ముందే సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సాహెబ్ రావ్, గ్రామ దళితులు ఆనంద్, గంగాధర్, భీం.రావ్, శంకర్, బాబు, కమల, లక్ష్మి, పంచపుల తదితరులు పాల్గొన్నారు.

## మనం, జనం కలిస్తే జనసేన గెలుపు తథ్యం

### సత్యవేడు నియోజకవర్గ జనసేన నాయకులు

**సత్యవేడు, (జనస్వరం) :** నియోజకవర్గంలోని బుచ్చినాయుడు కండ్రిగ మండలం బత్తి నాయుడు గిరిజన కాలనీ గ్రామంలో చిత్తూరు జిల్లా సంయుక్త కార్యదర్శి తడ శ్రీనివాసులు, మండల నాయకులు రాఘవేంద్ర, కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో గడప గడపకు జనసేన సిద్ధంతాలు, మేనిఫెస్టోలను వివరించారు. అనంతరం తడ శ్రీనివాసులు మాట్లాడుతూ గిరిజన కాలనీలో ఉన్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకుంటూ కొద్ది రోజులుగా తాగు నీటి సమస్య ఉన్న స్థానిక సర్పంచ్, ప్రభుత్వ అధికారులు పట్టించుకున్న దాకలాలు లేవు. తాగు నీరు తెచ్చుకోవాలంటే 2 కిలోమీటర్ల దూరంలో ఉన్న



పంటపొలాలలో ఉన్నటువంటి మోటార్ దగ్గర నుంచి తెచ్చుకుని తాగుతున్నారు. ఈ సమస్యపై స్థానిక ఎమ్మెల్యే ఆదిమూలం ఎలక్షన్ సమయంలో వచ్చి ఓట్లు వేసుకుని వెళ్లిపోవడం తప్ప ఈ గిరిజన కాలనీలో పర్యటించిన దాకలాలు లేవని తెలిపారు. కావున ఇకనైనా స్థానిక ఎమ్మెల్యే ఆదిమూలం గిరిజన కాలనీలో పర్యటించి ఇక్కడ ఉన్నటువంటి తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని జనసేన పార్టీ నుంచి డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సుగంధర్, కోదండ రామయ్య, వీర రాఘవులు, తేజ, వసంత రావు, ఆనంద్, ఆగస్టిన్, శ్యాం, అమృత్ పాల్గొన్నారు.

## మిర్చి రైతులకు నష్టపరిహారం అందించాలి

**- దాచేపల్లి మండల జనసేన నాయకులు**

దాచేపల్లి, (జనస్వరం) : మండలంలోని జనసేన పార్టీ ఆధ్వర్యంలో తెల్ల తెగులు వల్ల నష్టపోయిన మిర్చి రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వ్యవసాయ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతు ప్రభుత్వమని చెప్పుకొనే ఈ ప్రభుత్వానికి కనీసం రైతుల పట్ల వారు పడుతున్న కష్టాలపై కనీస చిత్తశుద్ధి లేదని, ఈ ఏడాది మిర్చి పంట వేసిన నష్టపోయిన మిర్చి రైతుకు ఎకరాకు రూ.50,000 నష్టపరిహారం అందించాలని, సుమారు 70 శాతం మంది రైతులు నష్టపోయిన వారేనని, మీకు వారిపై ఏమాత్రం చిత్తశుద్ధి కనుక ఉంటే వెంటనే నష్ట పరిహారంగా రూ.50000 వేల రూపాయలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని తెలిపారు. లేని పక్షంలో రైతు సంఘాలతో కలిసి వ్యవసాయ సంబంధిత కార్యాలయాల ముట్టడికి పిలుపును ఇస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల కన్వీనర్ మందపాటి దుర్గారావు, జిల్లా కార్యదర్శి అంబటి మల్లి, తక్కెళ్లపాడు సర్పంచ్ శానం వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ లక్ష్మీనారాయణ, బత్తుల వెంకయ్య, జనసేన నాయకులు తోట నాగేశ్వరరావు, నంబూరి మధు, కోట మధు, గురజాల నరసింహారావు, వేల్పుల చైతన్య, రుద్రాల అంజి జనసైనికులు పాల్గొన్నారు.



# హిజాబ్ ధరించడం ముస్లిం మహిళలకు చాలా గౌరవం

- రాజ్యాంగం ప్రకారం ప్రతి ఒక్కరు వారి మతాలను గౌరవించుకునే స్వేచ్ఛ ఉంది
- విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్




**విజయవాడ (జనస్వరం) :** హిజాబ్ కు మద్దతుగా షేక్ మోబినా, ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో వించి పేట గాంధీ బొమ్మ సెంటర్ వద్ద నుండి పంజా సెంటర్ వరకు వందలాది మంది ముస్లిం మహిళలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్దఎత్తున హిజాబ్ మా సాంప్రదాయ వస్త్రధారణ అని, జీవితాంతం హిజాబ్ ధరిస్తామని పెద్దఎత్తున నినదించారు. ఈ ర్యాలీ కార్యక్రమానికి జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ పాల్గొని ర్యాలీకి సంఘీ భావం తెలియజేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ హిజాబ్ ధరించడం ముస్లిం మహిళల సాంప్రదాయమని, రాజ్యాంగం ప్రకారం ప్రతి ఒక్కరు వారి మతాలను గౌరవించుకునటువంటి స్వేచ్ఛ ఉందని, దీనికి అడ్డుతగలడం అంత మంచి పద్ధతి కాదని తెలియజేశారు.
కార్యక్రమ నిర్వాహ కురాలు మోబినా మాట్లాడుతూ హిజాబ్ ధరించడం చాలా గౌరవమని, రక్షణగా ఉంటుందని, వంద లాది సంవత్సరాలుగా ముస్లిం మహిళల జీవితంలో ఇది భాగమని, దీనికి ఎవరైనా అడ్డుతగిలితే ఎంత వరకైనా పోరాటం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు షేక్ షర్మిల, రెడ్డిపల్లి గంగాధర్, సోమి. గోవింద్, షేక్ గ్యాయసుద్దీన్, పండు, సయ్యద్ అబ్దుల్ నజీబ్, నూనె. సోమశేఖర్, పొట్నూరి. శ్రీనివాసరావు, సాబింకర్. నరేష్, బుర్లే .శంకర్, మైనారిటీ వెల్ఫేర్ చైర్మన్ షేక్ ఆసిఫ్, తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ .పతవుల్లా, తదితరులు పాల్గొన్నారు.

# "మై బేబీ" ఫోటోగ్రఫీ ప్రారంభించిన పోతిన మహేష్



**విజయవాడ, (జనస్వరం) :** భవానిపురం స్వాతి థియేటర్ వద్ద "మై బేబీ" ఫోటోగ్రఫీ ఆఫీస్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ విజయ వాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ పాల్గొని రిబ్బన్ కత్తిరించి ఆఫీస్‌ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజులు నిండిన చిన్నారులకు ప్రత్యేకంగా ఫోటోలు తీసి వారి తల్లిదండ్రుల జీవితంలో ప్రత్యేక జ్ఞాపకంగా ఉంచుకొని గొప్ప అనుభూతిని పొందేలా ఏర్పాటు చేశారని, నగరంలోని రోజులు నిండిన చిన్నారులకు ఫోటో స్టూడియో మొట్ట మొదటిదని, యజమాని రాపర్తి యశ్వంత్ పద్మాకర్ మంచి వృద్ధిలోనికి రావాలని ప్రజలు వినూత్నంగా ఏర్పాటుచేసిన ఈ స్టూడియోని తప్పక ఆదరిస్తారని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి శనివారం శివ, కొర్ర గంజి వెంకటరమణ, శీన నాయకులు స్టాలిన్, దాసిన జగదీష్, బావి శెట్టి శ్రీను, పోలిశెట్టి శివ, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న రాజోలు వైస్ ఎంపీపీ



**రాజోలు (జనస్వరం) :** తూర్పు గోదావరిజిల్లా పీ.గన్నవరం నియోజకవర్గం జన సేన పార్టీకి చెందిన అయినవిల్లి మండలం జనసేన అధ్యక్షుడు గుర్రాల రాం బాబు, అతని భార్య జనసేన పార్టీ ఎంపీటీసీ రమాదేవి పాప మౌనిక బి.టెక్ చదువుతుంది. లక్ష మందిలో ఒకరికి వచ్చే వ్యాధి ఊపిరితిత్తుల సంబంధించి అరోగ్య సమస్య పరిష్కారం కోసం అమలాపురం, కాకినాడ, విశాఖ హాస్పిటల్ తిరిగి చివరికి రాజోలు జనసేన నాయకులని ఆశ్రయించారు. వెంటనే రాజోలు వైస్ ఎంపీపీ ఇంటిపల్లి ఆనందరాజు, జనసైనికుడు సూర్య, నంద్యాల, పాప తల్లిదండ్రులుతో పాటు మేము ఉన్నామంటూ హైదరాబాద్ తీసుకువెళ్లి పారిశ్రా మికవేత్త, మాక్స్ లైఫ్ హాస్పిటల్ అధినేత సుంకర రమేష్ ను ఆశ్రయించారు. వెంటనే ఆయన ఎంత డబ్బు అయినా పర్వాలేదు నేను ఖర్చు పెడతానని ముందుకొచ్చారు. పాపకు ఆపరేషన్ విజయవంతంగా జరిగింది. పాప తల్లిదం డ్రులు మాట్లాడుతూ మాకు ఎంతో వెన్నుదన్నుగా నిలిచిన మలికిపురం మండ లం ఎంపీపీ మేడిచర్ల వెంకట సత్యవాణి, మంగెన నాగభూషణంకి కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ ఆపరేషన్ విషయంలో పూర్తిగా సహకరించిన సుంకర రమేష్‌కి రాజోలు నియోజకవర్గం జనసేన తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సోమశిల ప్రాజెక్టు మరమ్మతులకు చర్యలు చేపట్టాలి

## మహబూబ్ మస్తాన్



**నెల్లూరు (జనస్వరం) :** సోమశిల జలాశయం వద్ద అనంతసాగరం మండలం జనసేన పార్టీ మండల అధ్యక్షులు షేక్ మహబూబ్ మస్తాన్ పర్యటించారు. ఆయన మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా వర్షాల కారణంగా దెబ్బతిన్న సోమశిల జలాశయం ముందుభాగం 20 నుంచి 30 అడుగుల గోతులు పడ్డాయని, 2020 సంవత్సరం డ్యాం సేఫ్టీ రివ్యూ కమిటీ పరిశీలించి ఇవీ డ్యామ్ భద్రతకు ప్రమాదమని, మన రాష్ట్ర ప్రభుత్వానికి తెలిపిన నిమ్మకు నీరెత్తినట్టు ప్రభుత్వం చూస్తూ ఉండడం ప్రజల ధర్మా మన ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. గత సంవత్సరం కడప జిల్లా అన్నమయ్య ప్రాజెక్టు కొట్టు కొని పోవడమే కాకుండా అపార ఆస్తి ప్రాణ నష్టం జరిగిన సంగతి మనందరికీ తెలిసిందే. ఇంత జరిగినప్పుడు సోమశిల జలాశయం భద్రత పట్ల రాష్ట్ర ప్రభు త్వం నిర్లక్ష్యం వహించడం పెన్నా నది పరివాహక ప్రాంత ప్రజలకు దిన దిన గండం నూరేళ్ళ ఆయుష్షు గా తయారైంది. ఇప్పటికైనా దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం స్పందించి సోమశిల జలాశయం భద్రత పట్ల శ్రద్ధ వహించి యుద్ధ ప్రాతిపదికను దాని ముందు భాగం మరమ్మతులు చేయాలని జనసేన పార్టీ నుంచి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పెంచల రావు, హరీష్ పెంచలయ్య, సైఫుల్లా, ఖాజా మస్తాన్, కొండయ్య, మహేంద్ర, రాజా, స్థానిక జన సైనికులు, రామకృష్ణ, ప్రసాద్ వెంకటేష్, నవీన్, అనిల్, చక్రి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాల పునర్విభజనలో శాస్త్రీయత అక్కర్లేదా?

## అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మాదాల శ్రీరాములు



**అరకు, (జనస్వరం) :** జనగణను పూర్తి అయ్యేవరకు గ్రామ, పట్టణ నియోజక వర్గాల భౌగోళిక హద్దులు మార్పుపై కేంద్ర ప్రభుత్వం జనవరిలో విధిం చిన నిషేధం మన రాష్ట్ర ప్రభుత్వానికి వర్తించాదా? అని ప్రభుత్వంపై మండి పడ్డారు. ప్రభుత్వ తీరుతో రాష్ట్ర ప్రజలకు అన్యాయం జరుగుతుంది. భౌగోళిక, ఆర్థిక, సామాజిక పరిస్థితులను అంచనా వేసి ఒక శాస్త్రీయ పద్ధతిలో ఎక్కడైనా జిల్లాను ప్రకటిస్తారు. ఇలాంటి విరుద్ధ ప్రకటన ఎక్కడ చూడలేద న్నారు. ప్రభుత్వం ఇంత హడావుడిగా జిల్లాలు ప్రకటన చేసిన జనగణన పూర్తయ్యాక పార్లమెంట్ నియోజకవర్గాల భౌగోళిక మార్పులుంటాయి. పార్లమెంట్ నియోజకవర్గాల సంఖ్య కూడా పెరుగుతుంది. ఏపీలో ఎమ్మెల్యేలు స్థానాల సంఖ్య 175 నుంచి 225కు పెరుగుతుంది. ఇప్పుడున్న పార్లమెంట్ నియోజకవర్గాలు అప్పుడుండవు. అప్పుడు మళ్ళీ జిల్లాలు పునిర్విభజన చేస్తారా? జిల్లాల పునిర్విభజన చట్టలు కేంద్ర పరిధిలోవి ఎలా జిల్లాలు ప్రకటి స్తారని డిమాండ్ చేశారు.

# ఇంటింటికి జనసేన మాటలు

## అరకు జనసేన నాయకులు సాయిబాబా, దురియా

**అరకు, (జనస్వరం) :** అరకు వేలి మండలంలో తేరు పంచాయతీ పరిధిలో గల తోటవలస గ్రామంలో జనసేన పార్టీ నాయకులు సాయిబాబా ఆధ్వర్యంలో బుధవారము ఇంటింటికి జనసేన మాటలు ప్రజల వద్దకు తీసుకువెళ్లారు. అనంతరం గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన పెండింగ్ లో ఉన్నటువంటి ఎన్టీఆర్ గృహాన్ని, పాఠశాలని పరిశీలించారు. అనంతరం ఈ సందర్భంగా గ్రామస్తులతో సమావేశమై సాయిబాబా మాట్లాడుతూ తక్షణమే ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఎన్టీఆర్ గృహానికి బిల్లులు మంజూరు చేయాలని, నేటి వరకు పాఠశాల నిర్మాణాలు పూర్తి చేయని వృత్తిదారుల పై ప్రభుత్వం విచారణ చేపట్టి వారిపై చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో కొంత మంది లబ్ధిదారులను పింఛన్ నిలిపివేయడం విడ్డూరంగా ఉందని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందిస్తూ ఆయా గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కారం చేయగలరని జనసేన పార్టీ ప్రభుత్వానికి డిమాండ్ చేస్తుందని చెప్పారు. అనంతరం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ర్యాలీ చేస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు శ్రీనాథ్ శ్యామ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కమిషనర్ భాను ప్రకాష్‌ని బదిలీ చేయాలి

## జనసేన నాయకులు గోగన ఆదిశేషు




**బాపట్ల, (జనస్వరం) :** గుంటూరు జిల్లా బాపట్ల జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికులు గోగన ఆదిశేషు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాపట్ల పట్టణ పరిధిలోని మురుగు కాలవలలో మురుగు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతుందని, మున్సిపల్ ఆఫీస్ ఎదురు ఉన్న మురుగు కాలువలు చెత్త పూడుకుపోయి దోమకాటు వల్ల జ్వరాలు వస్తూ ఇబ్బందులు పడుతున్న పట్టణంలోని దివ్యాంగులు వృద్ధులు ప్రజలు అనేక విధాలుగా ఇబ్బందులు పడుతున్నారు. కమిషనర్ పట్టీపట్టనట్లుగా చూస్తూ ఉన్నారు. కనుక రాష్ట్ర ప్రభుత్వము బాపట్ల మున్సిపల్ కమిషనర్ భాను ప్రకాష్‌ని వెంటనే బదిలీ చేయవలసిందిగా జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కంది వెంకటరెడ్డి, గంటా నాగమల్లేశ్వరరావు, దేవి రెడ్డి శ్రీనివాసరావు, షేక్ సుభాని, దండు వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరు సుదీర్ఘ వాతావరణంలో మెలగాలి

**మడకశిర, (జనస్వరం) :** మడకశిర నియోజవర్గ జనసేన పార్టీ తరుపున మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. కొద్ది రోజులుగా కులాల, మతాల మధ్య చిచ్చు పెట్టె విధాంగ అధికార పార్టీ నాయకులకు, ప్రతిపక్ష నాయకులకు వ్యవహరించారు. ఇంతటితో స్వస్తి పలకాలని వ్యక్తిగత దూషణలకు తావు లేకుండా వ్యవహరించాలని మడకశిర నియోజకవర్గం జనసేన పార్టీ తరుపున తెలియచేశారు. కేవలం ప్రాంతీయ అభివృద్ధి కొసమే అన్నీ పార్టీలా వారు పాటు పడాలని జనసేన పార్టీ తరపున విన్నవించుకుంటున్నామన్నారు.



## చలో నరసాపురం గోడపత్రిక ఆవిష్కరణ



**విశాఖపట్నం, (జనస్వరం) :** విశాఖ పశ్చిమ నియోజకవర్గం ముప్పిన ధర్మేంద్ర ఆధ్వర్యంలో శ్రీహరిపురం మార్కెట్ లో ఉన్న చేపలు అమ్ముతూ జీవనోపాధి సాగిస్తున్న వారితో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఈ నెల 20 వ తేదిన చేపట్టే ఛలో నరసాపురం మత్స్యకార అభ్యున్నత సభకి సంబంధించి గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ నాయకులు పీలా రామకృష్ణ, జనసేన శ్రేణులు శ్రీకాంత్, శివ, నగేష్, తులసి, లక్ష్మణ్, రాజేష్, వినయ్, సాయి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## యూఏఈలో పార్టీ కార్యాలయం ప్రారంభం

### రిబ్బన్ కట్ చేసిన బొలిశెట్టి శ్రీనివాస్



**యూఏఈ, (జనస్వరం) :** తాడేపల్లి గూడెం జనసేన పార్టీ ఇంఛార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్ చేతుల మీదుగా యూఏఈ లోని (ఫుజర) ఒక చర్చి ప్రార్థన స్థలంలో జనసేన పార్టీ ఆఫీసుని చంద్ర శేఖర్, జాన్ బాబు పెనుమల ఆధ్వర్యంలో చాలా ఘనంగా ప్రారంభించారు. ఈ గొప్ప ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధులుగా అప్పాజి, అప్పారావు, యూఏఈ జనసైనికులుతో పాటు దుబాయ్ పవనిజం సేవా సమితి సభ్యులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభలో పాల్గొన్న అందరూ చాలా ఆనందాన్ని వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో పార్టీ కార్యక్రమాలు ఇక్కడ నుంచి కొనసాగిస్తూ జనసేన బలోపేతానికి యూఏఈ జనసైనికులందరూ కృషి చేయాలని కోరారు.

## మండల కమిటీ నిర్మాణ ప్రక్రియ ప్రారంభం

**తిరుపతి, (జనస్వరం) :** చంద్రగిరి నియోజకవర్గంలో జిల్లా అధ్యక్షులు డా పసుపులేటి హరిప్రసాద్ ఆదేశాల మేరకు, నియోజకవర్గ నాయకులు దేవర మనోహర, మండల అధ్యక్షులు రాయల్ వెంకట్ ఆధ్వర్యంలో తిరుపతి రూరల్ మండలంలో మండల కమిటీ ఎంపిక ప్రక్రియ సమావేశం నిర్వహించి మండల కమిటీ సభ్యులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేనాని పవన్ కళ్యాణ్‌ని 2024లో ముఖ్యమంత్రిగా చూడటమే ధ్యేయంగా, పార్టీ మరింత పటిష్టం చేసే దిశగా అడుగులు వేస్తున్న జిల్లా కార్యవర్గమని ఇందులో భాగంగా తిరుపతి రూరల్ మండలం, తిరుచానూరు పంచాయితీలో మండల కమిటీ ప్రక్రియ నిర్వహించారు. అలాగే ఏ విధమైన సమస్యపై ప్రజల తరపున పోరాడటానికి జనసేనపార్టీ అండగ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిణి, చిత్తూరు జిల్లా లీగల్ విభాగం ఉపాధ్యక్షురాలు కంచి శ్యామల, జిల్లా కమిటీ జనరల్ సెక్రెటరీ చిన్నా రాయల్, సంయుక్త కార్యదర్శి కీర్తన, దండు లక్ష్మీపతి, రాంబాబు, ఆషా, ప్రతాప్ రెడ్డి, నరేష్, మురళి, పవన్, సాయి, మండల నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.



# గొప్ప నాయకులు అవ్వాల్సిన తరుణమిది

- అవకాశాన్ని అందిపుచ్చుకొని ఆకాశమే హద్దుగా ఎదగండి
- ప్రజలకు సేవ చేయండి
- చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా. హరి ప్రసాద్



గంగాధర నెల్లూరు, (జనస్వరం) : చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గం మండల కమిటి సమావేశం మండల కేంద్రం బోసు అయ్యవారి గార్డెన్ లో నియోజకవర్గం ఇంచార్జి డా. యుగంధర్ పొన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా అధ్యక్షులు డా. హరి ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ గొప్ప నాయకులు అవ్వాల్సిన సమయం ఆసన్నమైంది. సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తున్న ఏకైక పార్టీ రాష్ట్రంలో జనసేన మాత్రమే అని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కల్పించిన అవకాశాన్ని ఆకాశమే హద్దుగా ఎదిగి, ప్రతి ఒక్కరూ ఎదిగి ప్రజలకు సేవ చేయాలనీ పిలుపు నిచ్చారు. సంపద సృష్టించి, సంక్షేమ పథకాలు పగడ్బందీగా అమలు చేయగల నిస్వార్థ నాయకులు పవన్ కళ్యాణ్ మాత్రమేనని ఉద్ఘాటించారు. నియోజకవర్గంలో ప్రజల పక్షాన పోరాటం చేయడానికి మూడు వేలమంది నాయకులు సిద్ధమౌతున్నారని తెలియజేసారు. క్రియా శీలక సభ్యత్వం నమోదు చేసి నాయకులను తయారు చేయాల్సిన భాద్యత ఉందని తెలిపారు. కార్యకర్తలకు అండగా, ప్రజలకు బాసటగా నిలవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నిర్వాహక కమిటీ కో-ఆర్డినేటర్ పగడాల మురళి, రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిణి, జిల్లా ఉపాధ్యక్షులు బత్తిన మధుబాబు, జిల్లా లీగల్ సెల్ ఉపాధ్యక్షురాలు శ్యామల, జిల్లా కార్యదర్శులు భాను ప్రసాద్, వెంకటేష్, రాఘవ, దేవర మనోహర్, కొట్టే సాయి, జయ ప్రకాష్ రెడ్డి, రవి, ఆరు మండలాల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు లోకనాధం నాయుడు, సమన్వయ కర్తలు, నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## అమలాపురం వద్దు - రాజమహేంద్రవరం ముద్దు

### జనసేన నాయకులు వేగుళ్ళ రాజబాబు

**మండపేట, (జనస్వరం) :** మండపేట ప్రజలు కోరుకునే రీతిలో రాజమహేంద్రవరం కేంద్రంగా ఏర్పడే తూర్పుగోదావరి జిల్లాలోనే మండపేటను విలీనం చేయాలని జనసేన నాయకులు వేగుళ్ళ రాజబాబు డిమాండ్ చేశారు. జేఏసీ ఆధ్వర్యంలో మండపేట పురపాలక సంఘం కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన జేఏసీ దీక్ష శిబిరాన్ని గురువారం సందర్శించి సంపూర్ణ మద్దతు తెలిపారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన మహార్యాలీలో పాల్గొని, ఎమ్మార్వోకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రాజకీయ పక్షాలు ఏకమై జేఏసీగా ఏర్పడి వినతులు ద్వారా కార్యక్రమలు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. రాజమహేంద్రవరంలో మండపేట కలిస్తే కలిగే ప్రయోజనాలు వివరించారు.




మండపేట ప్రజల సౌకర్యాలను పరిగణంలోకి తీసుకోని ప్రజల ఆకాంక్షను ప్రతిబింబిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరారు. జేఏసీకి జనసేనపార్టీ తంపున ఎల్లప్పుడూ సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు, కుల సంఘాలు, విద్యార్థులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పుంగనూరులో రెండో రోజు డా.పసుపులేటి హరిప్రసాద్ పర్యటన



**పుంగనూరు, (జనస్వరం) :** జనసేన పార్టీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు, చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా.పసుపులేటి హరిప్రసాద్ జిల్లాలో 4 రోజుల విస్తృత పర్యటనలో భాగంగా, రెండో రోజు పర్యటన పుంగునూరు నియోజకవర్గంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నా రాయల్ ఆధ్వర్యంలో జరిగిన మండల కమిటీ సభ్యుల సమావేశంలో జిల్లా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులతో కలిసి మండల అధ్యక్షులకు, మండల కమిటీ సభ్యులకు దిశానిర్దేశం చేస్తూ కమిటీ సభ్యులు అందరూ కలిసి ఓటర్‌కి, లీడర్‌కి మధ్య అనుసంధానంగా పని చేస్తూ మండల, గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేసే దిశగా విది విధానాలను అనుసరిస్తూ నియోజకవర్గ పరిధిలోని అన్ని వర్గాల ప్రజలను పార్టీలోకి ఆహ్వానించాలని సూచించారు. అదే విధంగా మిషన్ 3000 అనే బృహత్తర కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని, యువతి యువకులు పార్టీలో కీలక పాత్ర పోషించే విధంగా నాయకులు పార్టీ అధ్యక్షుల గొప్ప వ్యక్తిత్వాన్ని ఆయన ఆశయాలను, పార్టీ సిద్ధాంతాలను బలంగా తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యక్రమాలు నిర్వాహక కమిటీ కోఆర్డినేటర్ పగడాల మురళి, రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిణి, జిల్లా ఉపాధ్యక్షులు బత్తిన మధుబాబు, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు అమర్ నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శులు తులసి ప్రసాద్, దారం అనిత, జిల్లా కార్యదర్శులు దేవర మనోహర, నసీర్, కలప రవి, పుంగునూరు నియోజకవర్గ మండల అధ్యక్షులు, నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నాదెండ్ల మనోహర్ సమక్షంలో పార్టీలోకి చేరిన యువకులు

**తూర్పుగోదావరి, (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సంకల్పించిన మత్యకార కుటుంబాల సమస్యలు తెలుసుకునేందుకు అయిన పర్యటనలో భాగంగా జనసేనపార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ సమక్షంలో, పీఏసీ సభ్యులు పంతం నానాజీ ఆధ్వర్యంలో కాకినాడ రూరల్, ఇంద్రపాలెం,పెదపూడి గ్రామాల్లో పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు, ఆశయాలు నచ్చి అనేక మంది యువత



ఆకర్షితులై పార్టీలో చేరారు. వారందరికీ పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ జనసైనికులకి దిశ నిర్దేశం, పార్టీ విధి విధానాలు వివరించారు. ఈ కార్యక్రమంలో గవర శ్రీ రాములు, దొడ్డిపట్ల అప్పారావు, సూతి శ్రీనివాసరావు, సిహెచ్.అనిల్ కుమార్, పీ.నగేష్, ఎస్.శ్రీను, బి.వీరబాబు, ఎం.వాసు, ఎస్.సతీష్, సీహెచ్. విక్రమ్ కుమార్, సీహెచ్.వీరబాబు, జనసేన పార్టీ వివిధ నియోజకవర్గ నాయకులు, జనసేన పార్టీ వీరమహిళలు, జనసైనికులు. తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల ధర్నాకు జనసేన మద్దతు

**సుండుపల్లి, (జనస్వరం) :** పది రోజులుగా కొనసాగుతున్న వీఆర్ఏల ధర్నాకు సంపూర్ణ మద్దతుగా జనసేన ఆధ్వర్యంలో సుండుపల్లి మండల తహశీల్దార్ శ్రీలతకి వినతిపత్రం అందజేశారు. ఏడు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ సుండుపల్లి తహసీల్దార్ ఆఫీస్ వద్ద వీఆర్ఏలు ధర్నా 10వ రోజు కొనసాగుతుండగా జనసేనపార్టీ తరపున సంఘిభావం తెలిపారు. జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాసులు మాట్లా డుతూ వీఆర్ఎలకు 21000 రూపాయ లు వేతన ఇవ్వాలని సీఎం ఇచ్చిన హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన డిఎ రికవరీ ఉత్తర్వులు ఉపసం హరించుకోవాలని, డిఎతో కూడిన వేతనం ఇవ్వాలని, నామినీలుగా పని చేస్తున్న వారందరినీ వీఆర్ఎలుగా నియమించి ఆ కుటుంబాలకు న్యాయం చేయాలన్నారు. అర్హులందరికీ ప్రమో షన్లు ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలన్ని విఆర్ఎలకు వర్తింపజేయాలన్నారు. 10 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీఐటీయూ జిందాబాద్ అని నినాదాలు చేస్తూ ధర్నా ఉద్యమించారు. ఈ కార్యక్రమంలో మండల జనసేనపార్టీ వీర మహిళ రెడ్డిరాని, జనసేనపార్టీ నాయకులు రామశ్రీనివాసులు, ఓబులేసు, చెన్న కృష్ణ, శ్రీరాములు అలానే మండల వీఆర్ఏలు అల్లబకాశ్, నాగరాజ రమణ, శంకరయ్య, లలితమ్మ, జగన్నాథం, అల్లా వుద్దీన్, అన్వర్, శివ, జయరామయ్య, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



# మత్స్యకారుల కష్టాలు ప్రభుత్వానికి పట్టావా..?

- జనసేన మత్స్యకార వికాస విభాగం ఆధ్వర్యంలో మత్స్యకారులకు పరామర్శ
- నరసాపురంలో మత్స్యకారుల సమస్యలపై గళం విప్పనున్న జనసేనాని
- పలు సమస్యలను తెలిపిన మత్స్యకారులు
- 20న మత్స్యకారుల అభ్యున్నతి సభకు రావాలని పిలుపు
- జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి



**విజయనగరం, (జనస్వరం) :** జనసేన మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గనగల్ల రాజు నేతృత్వంలో శుక్రవారం ఉదయం గంట స్థంభం వద్దనున్న చేపల బజార్, కాటవీధి, అశోక్ నగర్‌లో ఉన్న మత్స్యకారుల కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, విజయనగరం అసెంబ్లీ ఇంచార్జ్ పాలవలస యశస్వి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 20న మత్స్యకార అభ్యున్నతి సభను జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నరసాపురంలో నిర్వహిస్తున్నారని, ఆ సభకు మద్దతుగా నేడు విజయనగరంలో మత్స్యకారుల కుటుంబాలను కలసి, వారికోసం ప్రభుత్వంపై చేసే పోరాటం కోసం తెలిపి, ఆసభకు కూడా వారిని రమ్మనమని ఆహ్వానించడం జరిగిందని తెలిపారు. మత్స్యకారులంతా తమ గోడును విన్నవించారని,వీరి వినతులను అధినేతకు తెలుపుతామని ముఖ్యంగా మత్స్యకార సంక్షేమానికి బడ్జెట్ కేటాయింపు ఎందుకు పెంచట్లేదని, ఎన్నికల ప్రచారంలో మరణించిన మత్స్యకార కుటుంబాలకు ఇస్తామని చెప్పిన పది లక్షలు ఎందుకు ఇవ్వట్లేదని మత్స్యకారుల బాధలు ప్రభుత్వానికి పట్టవా అని ప్రశ్నించారు. జనసేన మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గనగల్ల రాజు మాట్లాడుతూ మత్స్యకారులు అంతా 20వ తేదీన జరగబోయే మత్స్యకార అభ్యున్నతి సభకు తరలిరావాలని కోరుతూ మత్స్యకారులకు అండగా జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ తప్పా రాష్ట్రంలో ఏనాయకుడూ మాట్లాడట్లేదని, మత్స్యకారులు అందరికీ న్యాయం చేయడానికి అధినేత పవన్ కళ్యాణ్‌తో కలసి పోరాడతామని తెలిపారు. జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి, జనసేన మత్స్యకార వికాస విభాగం కార్యవర్గం సభ్యులు గనగల్ల రాజుకు అడుగడుగునా హారతులు ఇచ్చి పూలమాలతో మత్స్యకారులంతా జననీరాజనాలు పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఝాన్సీ వీరమహిళ తుమ్మి లక్ష్మి రాజ్,జనసేన పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు త్యాడ రామకృష్ణారావు(బాలు), లాలిశెట్టి రవితేజ, జనసేన కార్పొరేట్ అభ్యర్థులు లోపింటి కళ్యాణ్, హుస్సేన్ ఖాన్, దాసరి యోగేష్, యర్నాగుల చక్రవర్తి, మిడతాన రవికుమార్, విశ్వ, కిషోర్, సాయి, శ్రీరామ్, కుమార్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల రిలే నిరాహార దీక్షకు జనసేన మద్దతు



**దాచేపల్లి, (జనస్వరం) :** వారం రోజుల పాటు దాచేపల్లిలోని బంగ్లా సెంటర్ వద్ద నిర్వహిస్తున్న రిలే నిరాహర దీక్షల్లో భాగంగా మూడవరోజు కొనసాగించారు. నిరాహార దీక్షా శిబిరాన్ని ప్రారంభించే ముందు రోడ్డు మీద మిర్చి పంటని దగ్ధం చేసి నిరసన తెలిపారు. అరగంట పాటు వాహనాలను ఆపి నష్టపరి హారం చెల్లించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మాట్లాడుతున్న రైతు సంఘం, ప్రజాసంఘాల నాయకులు రైతులు ఇన్ని కష్టాలలో ఉండి అప్పులపాలవుతున్న ప్రభుత్వాలు ఆదుకోకుండా కేంద్రం రాష్ట్రం మీద, రాష్ట్రం కేంద్రం మీద చెప్పుకుంటూ తప్పించుకుంటూన్నారని విమర్శించారు. రైతాంగం సంఘటితమై ఢిల్లీ పోరాట స్ఫూర్తితో ఉద్యమాలు నిర్వహించి ప్రభుత్వాలకు కనువిప్పు కలిగేలా చేయాలంటే రైతు సంఘాలు బలపడటమేనన్నారు. రైతు సంఘాల నాయకులు ఏపూరి గోపాలరావు, తెలనాకుల సత్యనారాయణ, కోలా నవజ్యోతి, కొమెర వెంకట్రావు, జక్కుల వీరస్వామి, ప్రజాసంఘాల నాయకులు ఆంజనేయరాజు, భీమవరపు కోటేశ్వరరావు, మందపాటి రమణా రెడ్డి, జనసేన పార్టీ నాయకులు అంబటి మల్లి, మందపాటి దుర్గారావు పాల్గొన్నారు. కోలా నవజ్యోతి, తెల నాకుల సత్యనారాయన, మాదాసు సత్యనారాయన, కొమరాజు లక్ష్మయ్య, సుబ్బరెడ్డి పాల్గొన్నారు.

## డ్రైనేజీ నుంచి దుర్వాసన

- పట్టించుకొని అధికారులు
- ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు
- గ్రేటర్ వరంగల్ అధ్యక్షులు బైరి వంశీ కృష్ణ



**మామనూర్, (జనస్వరం) :** ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి ఆకుల సుమన్ ఆదేశాల మేరకు గ్రేటర్ వరంగల్ పరిధిలోని 43వ డివిజన్ అంబేద్కర్ నగర్‌లోని డ్రైనేజీ సమస్య మీద జనసేన పార్టీ తరపున జనసైనికులు సందర్శించారు. గ్రేటర్ వరంగల్ అధ్యక్షులు బైరి వంశీ కృష్ణ మాట్లాడుతూ 43వ డివిజన్ అంబేద్కర్ నగర్ లోని సైడ్ డ్రైనేజీ పైన కాంట్రాక్టర్ అవగాహన లోపంతో ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ పైప్ లైన్ అడ్డు రావడంతో మురికి నీరు, చెత్త పేరుకుపోవడంతో దుర్వాసన వస్తుందని దోమల బెడదా కూడా అధికమావుతుందని వ్యక్తం చేశారు. ఇప్పటి కైనా అధికారులు స్పందించి సమస్య మీద దృష్టి పెట్టి మురుగు కాలవులో ఉన్న చెత్త, పేరుకు పోయిన వ్యర్థాలను శుభ్రం చేయాలని డిమాండ్ చేసారు. గ్రేటర్ వరంగల్ సెక్రటరీ శేషాద్రి సందీప్, యువజన విభాగం ఎగ్జిక్యూటివ్ వస్కులా నిఖిల్ చోప్రా, ఇల్లందుల రాజు, కొట్టే మనోజ్, వివ్వేక్ జీవన్ పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నెరవేర్చిన తెలంగాణ రాష్ట్ర యువజన అధ్యక్షులు వంగ లక్ష్మణ్ గౌడ్



**తెలంగాణ, (జనస్వరం) :** పన్నెండు మెట్ల కిన్నెర కళాకారుడు పద్మశ్రీ. మొగులయ్యకి గతంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రూ.2లక్షల ఆర్థిక సాయం అందజేశారు. అధినేత అడుగుజాడల్లో జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర యువజన అధ్యక్షులు వంగ లక్ష్మణ్ గౌడ్ కిన్నెర మొగులయ్యకి తమ ఇళ్ళు నిర్మించుకునే సమయంలో జనసేన తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం తరపున తగిన సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఆ సందర్భంగా పవన్ కళ్యాణ్ వంగ లక్ష్మణ్ గౌడ్ ని మనఃపూర్వక అభినందించారు. దీనిలో భాగంగా కిన్నెర కళాకారుడు మొగులయ్యని తన నివాసం మర్యాదపూర్వకంగా కలిసి వారికి 100 సంచుల సిమెంట్, 25,000 (ఇరవైదు వేల) రూపాయల ఆర్థిక సహాయన్నీ అందజేశారు. ఈ సందర్భంగా వంగ లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ భీమ్లా నాయక్ చిత్రంలో పాట పాడిన సందర్భంగా మొగులయ్యకి భారత ప్రభుత్వం పద్మశ్రీ బిరుదు ఇవ్వడం, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కోటి రూపాయల సహాయాన్ని చాలా సంతోషకరమైన విషయమని అభినందించారు. అదే విధంగా మొగులయ్యకి పద్మశ్రీ బిరుదు రాక ముందు నుంచే జనసేన పార్టీ వారికి అండగా ఉందన్నారు. అధినేత పవన్ కళ్యాణ్ జనసేన కేంద్ర కార్యాలయంలో మొగులయ్యని పిలిపించి మర్యాద పూర్వకంగా సత్కరించి రూ.2లక్షల ఆర్థిక సాయా న్ని అందజేశారని పేర్కొన్నారు. అధినేత అడుగు జాడల్లో ఎల్లప్పుడూ ఉంటామన్నార. మాకు తోచి నంత ప్రజలకు మేము సహాయం చేస్తుంటా మన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంటరీ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు రేచర్ల శేఖర్, బైరపోగు సాంబ శివుడు, నాగర్ కర్నూల్ జిల్లా నాయకులు జానీ, బారిగారి రాజేందర్, సూర్య, జెర్రిపాటి చంద్ర శేఖర్, కోడిగంటి సాయి, కురుమన్న, తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు కొండంత అండగా జనసేన పార్టీ



**తిరుపతి, (జనస్వరం) :** చిత్తూరు జిల్లా తిరుపతి రూరల్ జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు ఏ.సాయి యశ్వంత్‌కి కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. గాయాలతో హాస్పిటల్‌లో చికిత్స అందజేశారు. గతంలో సాయి జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదు చేసుకోవడం వలన జనసేన పార్టీ తరపున అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు 24,512 రూపాయల చెక్కును తిరుపతి జనసేన పార్టీ ఇంఛార్జ్ కిరణ్ రాయల్ క్రియాశీలక సభ్యుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాజేష్ యాదవ్, కీర్తన, అరుణ, బాల పాల్గొన్నారు.

## వీఆర్‌ఏల దీక్షకు జనసేన మద్దతు



**ఓబులదేవర చెరువు, (జనస్వరం) :** రాష్ట్రవ్యాప్తంగా 11వ రోజు జరుగుతున్న వీఆర్‌ఏలు నిరసన దీక్షలలో ఓడీసీ మండల తహసీల్దార్ కార్యాలయం ముందు వీఆర్‌ఏలు చేస్తున్న దీక్షకు జనసేన పార్టీ మద్దతు తెలపడం జరిగింది. ఓడీసీ మండల అధ్యక్షులు మేకల ఈశ్వర్ మాట్లాడుతూ ఇప్పుడు ఇస్తున్న రూ.10,500లతో జీవన సాగించడం కష్టమన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక నిత్యావసర వస్తువులు ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, వారికీ వెంటనే ప్రభుత్వం కనీస వేతనం రూ. 21000 తక్షణమే ఇవ్వాలని, అదే విధంగా నామినిలుగా పని చేస్తున్న వారికి రెగ్యులర్ చేయాలన్నారు. సర్వీస్‌ని బట్టి వీఆర్‌ఏ నుంచి వీఆర్వోగా ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి భారతి సిమెంట్, నిత్యావసర వస్తువులు పెరగాయే తప్పా! ఉద్యోగులకు పెంచుతామని చెప్పిన జీతాలు పెరగలేదని దుయ్యపట్టారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు కొండబోయన సతీష్, ధనుంజయ, ప్రసాద్, దేరంగల ఉపేంద్ర, దివాకర్ రెడ్డి పాల్గొన్నారు.

### మత్స్యకార గ్రామాల్లో పర్యటించిన

## వీరఘట్టం మండల జనసేన నాయకులు

**పాలకొండ, (జనస్వరం) :** శ్రీకాకుళం జిల్లా పాలకొండ నియోజకవర్గం, వీరఘట్టం మండల కేంద్రంలో జనసేన పార్టీ నాయకులు మత్స్యకార కుటుంబాలను కలిసి వాళ్ల సమస్యలను తెలుసుకున్నారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మత్స్యకార అభ్యున్నతి సభ ముఖ్య ఉద్దేశం వివరించి, పార్టీ ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నెంబర్ మీద అవగాహన కల్పించారు. మత్స్యకారుల సమస్యలు పరిష్కారమై అంతవరకు జనసేన పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ వీరఘట్టం మండల నాయకులు మాట్లాడుతూ మత్స్యకార సమస్యలను తీరుస్తానని నేరుగా పాదయాత్రలో హామీలు కురిపించిన జగన్ రెడ్డి ఇప్పుడు వాళ్ళను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వీర గొట్టం మండలం జనసేన నాయకులు మత్స.పుండరీకం, వజ్రగడ రవికుమార్, గర్భాపు నరేంద్ర, కోడి వెంకటరమణ, కార్యకర్తలు, మత్స్యకార కుటుంబాలు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో సమస్యల సృష్టికర్త ముఖ్యమంత్రే

- వైసీపీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో శాంతి భద్రతలు దెబ్బ తిన్నాయి
- శాసనసభ్యులు ముఖ్యమంత్రి బాటలో వెళ్తూ... దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు
- మిమ్మల్ని ఎన్నుకున్నట్టే - స్థానిక ఎన్నికల్లో జనసేన అభ్యర్థుల్ని ఎన్నుకున్నారు
- చెట్లకు వైసీపీ రంగులద్దడం మాని అభివృద్ధి చేయండి
- ప్రజల కోసం నిలబడింది జనసేన పార్టీ మాత్రమే
- మత్స్యపురిలో జనసైనికులు నిర్మించిన గృహాన్ని ప్రారంభించిన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్

**తూర్పు గోదావరి, (జనస్వరం) :** రాష్ట్రంలో సమస్యల సృష్టి కర్త ముఖ్యమంత్రి అని, ఏ ఒక్క సమస్య పరిష్కారం విషయంలోనూ ప్రజల కోసం ఆయన నిలబడింది లేదని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. వైసీపీ ఎమ్మెల్యేలు కూడా ముఖ్యమంత్రి బాటలో పయనిస్తూ దౌర్జన్యాలకు పాల్పడుతూ తమ నియోజకవర్గాలను అభివృద్ధికి దూరం చేస్తున్నారన్నారు. మిమ్మల్ని ఎన్నుకున్నట్టే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థులను ప్రజలు ఎన్నుకున్నారన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. ముఖ్యమంత్రి అండతో దౌర్జన్యాలకు పాల్పడుతూ రెచ్చిపోయే విధానం ఎవ్వరికీ మంచిది కాదని హెచ్చరించారు. జనసైనికులను, వీర మహిళలను జనసేన తరపున పోటీ చేసిన వారిని కావాలనే టార్గెట్ చేస్తున్నారన్నారు. శనివారం భీమవరం నియోజకవర్గం పరిధిలోని మత్స్యపురి గ్రామంలో జనసేన నాయకుల, కార్యకర్తల సహకారంతో రూ. 14 లక్షలతో నిర్మించిన నూతన గృహాన్ని ప్రారంభించారు. పంచాయితీ ఎన్నికల సందర్భంలో జనసేన పార్టీ మద్దతుదారుగా మత్స్యపురి గ్రామం 5వ వార్డు నుంచి విజయం సాధించిన చింతా అనంతలక్ష్మిపై వైసీపీ శ్రేణులు దౌర్జన్యానికి పాల్పడి ఆమె నివసించే పూరింటిని కూల్చివేశారు. స్థానిక ఎమ్మెల్యే అనుచరులు దౌర్జన్యంతో ఆ మత్స్యకార కుటుంబం రోడ్డున పడగా జనసేన నాయకులు, జనసైనికులు అండగా నిలిచి డబుల్ బెడ్ రూం గృహాన్ని నిర్మించి ఇచ్చారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత శాంతిభద్రతలు పూర్తిగా దెబ్బ తిన్నాయి. ముఖ్యమంత్రి అడుగుజాడల్లో నడవాలనే ప్రయత్నంలో ఓ శాసనసభ్యుడు ప్రజాస్వామ్యంలో ప్రజలు ఇచ్చిన తీర్పుని అగౌరవపరుస్తూ ఏ మాత్రం సహనం లేకుండా ప్రవర్తించారు. ప్రశాంతమైన ప్రాంతాల్లోనూ ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. రాత్రికి రాత్రి 200 మంది రౌడీలతో ఆనాడు జరిగిన సంఘటన మనందరినీ తీవ్రంగా బాధించింది. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ తీర్పు ఇస్తారు. ఓట్ల కోసం యువతను భయపెట్టి, కేసులు పెట్టి దౌర్జన్యాలకు గురిచేద్దామనే ప్రయత్నాలు జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఎక్కువయ్యాయి.

**రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలతో జిల్లాల్లో శాంతిభద్రతలు గాడి తప్పాయి.**

జగన్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే వైసీపీ నాయకులు కార్యకర్తలతో కొబ్బరి చెట్లు, బిల్లింగులకు మూడు రంగులు వేయడం ఆపించాలి. అభివృద్ధి చేయమనండి. ఆపదలో ఉన్న ప్రతి కుటుంబాన్ని ఆదుకోవాలని పవన్ కళ్యాణ్ పిలుపు ఇచ్చినప్పుడు జనసైనికులంతా కలసి వచ్చి చాలా అద్భుతంగా స్పందించారు.

ఎన్నికల్లో గెలిదామన్న ఆనందంలో ఒక పేద వ్యక్తి సంబరాలు చేసుకుంటుంటే మీరు చేసిన దౌర్జన్యాలు ఎవరూ మర్చిపోరు. చివరికి జనసైనికులు, పార్టీ నాయకులు, ఇతర దేశాల్లో ఉన్న ఎన్ఆర్ఐలు నిలబడ్డారు. ఒక మార్పు కోసం మన నాయకుడు కష్టపడుతున్నాడు. ఆయన వెనుక అడుగడుగు వేసుకుంటూ ముందుకు వెళ్తున్న తీరు అభినందనీయం.

**జనసేనపై ఎందుకంత కసి?**

ఈ ప్రభుత్వ పెద్దలు చేస్తున్న దౌర్జన్యరీతిలో మనమూ చేయకూడదని నిర్ణయించుకుని ఒక సత్యాగ్రహ స్ఫూర్తితో ఒక మంచి ఆలోచనతో రూ. 14 లక్షలతో ఆ మత్స్యకార కుటుంబాన్ని ఆదుకున్నారు. వాళ్లు ఏం తప్పు చేశారు. మా వాళ్ల మీద మీకు ఎందకంత కసి. వార్డు మెంబర్లుగా, సర్పంచుగా, ఎంపీటీసీగా గెలిచినందుకా వారంటే మీకంత కసి. మా జెడ్పీటీసీ మీద దౌర్జన్యం చేస్తున్నారున్నారు. కష్టకాలంలో మా లీగల్ విభాగం చక్కగా నిలబడింది. 34 మంది మీద కేసు పెడితే న్యాయ స్థానం కూడా ధర్మానికి అండగా నిలబడింది. సామాన్యులపై దాడులు చేస్తూ ప్రజాస్వామ్యలో ఉన్న విలువను ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పోగొట్టుకున్నారు. ఆ సమయంలో జనసైనికులంతా నిలబడి జనసేన అంటే ఇది అని తెలిసేలా ఇల్లు నిర్మించిన ప్రతి జనసైనికుడికి, నిర్మాణానికి సహకరించిన ప్రతి దాతకు అభినందనలు తెలియచేస్తున్నాను. ఇలాంటి మార్పు కోసమే పవన్ కళ్యాణ్ రాజకీయాల్లోకి వచ్చారు. ఈ సందర్భంగా వైసీపీ ఎమ్మెల్యేలకు ఒకటే హెచ్చరిక చేస్తున్నాం. యంత్రాంగాన్ని భయపెట్టి మరీ దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. ఇష్టారాజ్యంగా రెచ్చిపోతున్నారు ఇది మంచి పద్ధతి కాదు. మిమ్మల్ని ఎన్నుకున్నట్టే స్థానిక ఎన్నికల్లో జనసేన అభ్యర్థుల్ని ప్రజలు ఎన్నుకున్నారు. మత్స్యకారుల అభ్యున్నతి కోసం మొదటి నుంచి జనసేన పార్టీ కట్టుబడి ఉంది. జనసేన పార్టీ మొదటి రోజు నుంచి మత్స్యకారుల అభివద్ధి కోసం కంకణం కట్టుకుంది. జనసేన పార్టీ పోరాట యాత్రను సైతం గంగమ్మకు ప్రత్యేక పూజలు చేసి మొదలు పెట్టారు. మత్స్యకార అభ్యున్నతి యాత్రలో భాగంగా 5 రోజులుగా తీర ప్రాంతాల్లో నివసిస్తున్న గ్రామాల్లో పర్యటించి జనసేన పార్టీ వారికి ఏ విధంగా అండగా నిలబడుతుందనే విషయాన్ని వారికి చెప్పడం జరిగింది. పవన్ కళ్యాణ్ మత్స్యకారుల సమస్యల గురించి మాట్లాడేందుకు నరసాపురం వస్తున్నారు. బహిరంగ సభలో మత్స్యకారుల సమ్యల మీద మాట్లాడుతారు. సభను ప్రతి మత్స్యకారుడు తరలివచ్చి విజయవంతం చేయాలి. ఏ ఒక్క మత్స్యకారులు అద్దైర్యపడవద్దు. కులాలు, గ్రామాలు, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి విభజించేందుకు ఈ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది.

**ఎవరూ అధైర్యపడవద్దు**

యువత రాజకీయాల్లోకి వచ్చే విధంగా ప్రతి ఒక్కరు ఆదర్శంగా ముందుకు వెళ్లాలి. ఎవరూ అధైర్యపడవద్దు. మూడేళ్ల పాలనలో ఏం చేశారో ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నించండి. ఒక్క యువకుడికి ఉద్యోగం ఇచ్చింది లేదు. ఇసుక మాఫియా, మద్యం మాఫియా ప్రజల్ని దోచుకుంటున్నాయి. మనం నిజాయితీగా పని చేసి ప్రజలకు చేరువవుదాం. జనసేన పార్టీ మీతో ఉంటుందన్న నమ్మకం కలిగించడానికే పవన్ కళ్యాణ్ మమ్మల్ని పంపారు. రాబోయే రోజుల్లో జనసేన పార్టీ తప్పక విజయం సాధించి తీరుతుంది" అన్నారు.

ఈ కార్యక్రమంలో పార్టీ ఉభయ గోదావరి జిల్లాల అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు, కందుల దుర్గేష్, పీఏసీ సభ్యులు కనకరాజు సూరి, పంతం నానాజీ, పితాని బాలకృష్ణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, మత్స్యకార వికాస విభాగం చైర్మన్ బొమ్మిడి నాయకర్, కార్యక్రమాల నిర్వహణ విభాగం చైర్మన్ కల్యాణం శివశ్రీనివాస్, పార్టీ నాయకులు ఘంటసాల వెంకటలక్ష్మి, కారేపల్లి శాంతిప్రియ, యిర్రింకి సూర్యారావు, గుండా జయప్రకాష్ నాయుడు, కలిగినీడి చిదంబరం, చాగంటి మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### మేడారం జాతరలో సేవకు
# జనసైనికులు ముందుండాలి
### జనసేన నాయకులు ఆకుల సుమన్



**హన్మకొండ, (జనస్వరం) :** ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో జనసైనికులు సేవలు అందించాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి ఆకుల సుమన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహా జాతరకు 50లక్షల నుండి కోటి మంది భక్తులు సమ్మక్క సారలమ్మ దర్శనం చేసుకుంటారని కావున ప్రభుత్వం నిర్వహించిన అధికారుల సేవలతో పాటు భక్తులకు జనసైనికులు అందుబాటులో ఉండి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రస్తుతం కరోనా మూడో దశ తీవ్రంగా ఉన్న నేపథ్యంలో జాతర సేవలో పాల్గొనే ప్రతి జనసైనకుడు తప్పనిసరిగా మాస్కు ధరించి శానిటైజేషన్ చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేసారు. ఈ మేడారం జాతరతో పాటు కొన్ని గ్రామాలలో జరుగుతున్న మినీ జాతరకు కూడా స్థానికంగా ఉన్న జనసైనికులు సేవలు అందించాలని సూచించారు. జాతరకు వచ్చే భక్తులకు వాటర్ బాటిల్స్, మజ్జిగ ప్యాకెట్లు, ఆహార పదార్థాలు, వృద్ధులకు, వికలాంగులకు వీల్ చైర్లు అందుబాటులో ఉంచుకొని సహాయం చేయాలని తెలియజేసారు.

# విశ్వబ్రాహ్మణులకు పార్టీ అండగా ఉంటుంది
### జనసేనపార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్

**రాజోలు, (జనస్వరం) :** నియోజకవర్గంలో పర్యటిస్తున్న జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌కి విశ్వబ్రాహ్మణుల తరపున రాజోలు జనసేన పార్టీ ఎంపీటీసీ దార్ల కుమారి లక్ష్మి చినబాబు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాదిగా చేతి వృత్తుల పై ఆధారపడిన విశ్వబ్రాహ్మణులు కార్పొరేట్ వ్యవస్థల రాకతో జీవనోపాధి కోల్పోయారని వారికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నా చేదోడు పథకంలో అవకాశం కల్పించాలని కోరడంతో పాటు విశ్వబ్రాహ్మణుల సమస్యలన్నిటినీ కూడా మనోహర్‌కి వివరించి చెప్పారు. న్యాయబద్ధమైన విశ్వబ్రాహ్మణుల సమస్యలను అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి విశ్వబ్రాహ్మణులకు న్యాయం చేకూరేలా జనసేన పార్టీ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.

# గోవాడ షుగర్స్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి
### మాడుగుల జనసేన పార్టీ నాయకులు

**మాడుగుల, (జనస్వరం) :** గోవాడ షుగర్స్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కార్మికులు చేపట్టిన సమ్మెకు మాడుగుల జనసేన పార్టీ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 25సంవత్సరాల సర్వీసును పరిగణలోకి తీసుకోని కార్మికులందరినీ డైలీవేజ్ కార్మికులుగా గుర్తించి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమానా పనికి సమానా వేతనం అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వారు ఇచ్చిన జీఓ 126 ద్వారా బినామీ కాంట్రాక్టర్లను తొలగించాలని ఏపీసీఓఎస్ ద్వారా వేతనాలు చెల్లించాలని, అన్ సీజన్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరికి ప్రోవడెంట్ ఫండ్ కట్టాలని, డైలీవేజ్ కార్మికుడు మరణిస్తే వారి కుటుంబానికి ఏవిధంగా ఉపాధి కల్పిస్తున్నారో అదే పద్దతిని కాంట్రాక్ట్ కార్మికులకు వర్తింపచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. కార్మికులందరికీ జనసేన పార్టీ మద్దతు ఎప్పుడు ఉంటుంది అని కార్మికులకు కష్టం వస్తే జనసేన పార్టీ సహించబోదని జనసేన పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాడుగుల జనసేన పార్టీ జనసైనికులు రొబ్బా మహేష్, గండెం రాంబాబు, రౌతు ప్రసాద్, కలిపిరెడ్డి రాజా, కోళ్ల చిన్నా, ధరిమిశెట్టి అప్పలరాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.



# పవర్ ఆఫ్ యూత్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం
### ముఖ్యఅతిథిగా నలిశెట్టి శ్రీధర్

**ఆత్మకూరు, (జనస్వరం) :** పవర్ ఆఫ్ యూత్ అధినేత శ్రీపతి రాము ఆధ్వర్యంలో కోట వాకాడు పరిధిలోని ప్రగతి కాలేజ్ లో నోవా బ్లెడ్ బ్యాంక్ వారి సౌజన్యంతో జరిగిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా ఆత్మకూర్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ విచ్చేశారు. ఆయనకి శాలువా కప్పి సన్మానించి శ్రీపతి రాము సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం నిర్వహించిన పవర్ ఆఫ్ యూత్ అధినేత శ్రీపతి రాముని అభినందించారు. అలాగే కార్యక్రమ నిర్వాహకుడు ఆనం నవీన్ కుమార్‌కి, నోవా బ్లెడ్ బ్యాంక్ భవి శెట్టి కిషోర్ కుమార్‌కి అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో శ్రీపతి రాము, జిల్లా నాయకులు శ్రీనివాస్ భరత్, ఆత్మకూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నాగరాజు యాధవ్, చేజర్ల మండల అధ్యక్షులు అనిల్ రాయల్‌ని శాలువాతో సన్మానించారు. సంగం మండల ప్రధాన కార్యదర్శి మదన్ యాద వ్, మర్రిపాడు మండల ప్రధాన కార్యదర్శి సునీల్ యాదవ్, చేజార్ల మండల సంయుక్త కార్యదర్శి అరవింద్ రాయల్ పాల్గొన్నారు.



### గౌతమ్ సవాంగ్‌ని ఆకస్మికంగా ఎందుకు మార్చారో

# ప్రజలకు చెప్పాలి

**అమరావతి, హైదరాబాద్ (జనస్వరం) :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర డీజీపీ గాతమ్ సవాంగ్‌ని ఆకస్మికంగా. అ బాధ్యతల నుంచి పక్కకు తప్పించడం విస్మయం కలిగించిందని జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. అధికారులను నియమిందుకోవడం అనేది. ప్రభుత్వానికి ఉన్న పాలనాపరమైన అధికారం కావచ్చు... కానీ వైసీపీ ప్రభుత్వానికి డజీసిని హరాత్తుగా మార్చాల్సిన అవసరం ఏమి వచ్చిందని అయన ప్రశ్నించారు. ఇందుకుగల కారణాలను ప్రజలకు తెలియజేయాలని కోరారు. లేని పక్షంలో విజయవాడలో పీఆర్సీకి వ్యతిరేకంగా ఉద్యోగులు చేపట్టిన ర్యాలీ విజయవంతం అయినందుకే సవాంగ్ పై బదిలీ వేటు వేశారని భావించాల్సి వస్తుందని తెలిపారు. ఉన్నతాధికారుల నుంచి చిన్న పాటి ఉద్యోగి వరకు అందరినీ భయపెట్టి అదుపు చేసేందుకు సవాంగ్ బదిలీని ఉదాహరణగా చూపించే ఉద్దికం ఈ ప్రభుత్వానికి ఉంది. ఈ బదిలీ తీరు చూస్త వైసీపీ ప్రభుత్వం చీఫ్ సెక్రెటరీగా ఉన్న ఎల్వీ సుబ్రమణ్యంని అకస్మకంగా పక్కకు తప్పించడమే గుర్తుకు వస్తుందని ఆయన పేర్కొన్నారు.

## వీఆర్ఏల నిరసన దీక్షకు జనసేన మద్దతు

**కోవెలకుంట్ల, (జనస్వరం) :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట తప్పను మడమ తిప్పను అని చెప్పి ప్రతి సందర్భంలో మాట తప్పి మడమ తిప్పుతున్నారని జనసేన పార్టీ నాయకులు పత్తి సురేష్ బాబు విమర్శించారు. గ్రామ రెవెన్యూ సహాయకులు తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ గత పది రోజులుగా స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలకు జనసేన పార్టీ నాయకులు పత్తి సురేష్ బాబు, దోడియం గురప్ప, బోధనము ఓబులేసు, కిట్టు, భాను ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. అనంతరం జనసేన నాయకులు పత్తి సురేష్ బాబు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో జగన్ మోహన్ రెడ్డి వీఆర్ఏలకు జీతాలు పెంచుతామని అలాగే వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తానని హామీ ఇచ్చి మూడు సంవత్సరాలు అయి పోతున్నప్పటికీ పట్టించుకోవడం లేదని విమర్శించారు. మాట తప్పను మడమ తిప్పను అని చెప్పే జగన్మోహన్ రెడ్డి వీఆర్ఏల సమస్యలను పరిష్కరించడంలో మాట తప్పి మడమ తిప్పి పారిపోతున్నారు అని ఎద్దేవా చేశారు. వీఆర్ఏల డిమాండ్ల సాధనలో భాగంగా వారికి జనసేన పార్టీ మద్దతుగా ఉంటుందని హామీ ఇచ్చారు.




# జనసైనికుల యోగక్షేమాల కోసం పవన్ కళ్యాణ్ తపిస్తారు

**- జగ్గంపేట నియోజకవర్గంలో జనసేన క్రియాశీలక సభ్యుడి కుటుంబానికి రూ.5 లక్షల సాయం**

**- పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్**

**జగ్గంపేట, (జనస్వరం) :** జనసేన పార్టీ కోసం క్షేత్రస్థాయిలో నిస్వార్ధంగా పని చేస్తున్న జనసైనికుల యోగక్షేమాల కోసం అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తపిస్తారని పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ చెప్పారు. పార్టీ క్రియాశీలక సభ్యత్వం ఉన్న కార్యకర్తలకు ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే రూ.5 లక్షలు బీమా అందేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా జగ్గంపేట నియోజకవర్గం తిరుమలాయ పాలెం గ్రామానికి చెందిన జనసేన క్రియాశీలక సభ్యుడు సారపురెడ్డి ఆంజనేయులు ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయన కుటుంబాన్ని నాదెండ్ల మనోహర్ శనివారం సాయంత్రం తిరుమలాయపాలెంలో పరామర్శించారు. ఆంజనేయులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తల్లి అమ్మాజీ, తండ్రి నాగేశ్వరరావు, ఇతర కుటుంబసభ్యులను ఓదార్చారు. రూ.5 లక్షల బీమా చెక్కును అందచేశారు. పార్టీ తరపున అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన జె. కొత్తూరుకు చెందిన కెసిరెడ్డి వెంకటేశ్వరావుకి, రాజానగరం నియోజకవర్గం చక్రద్వారబందం గ్రామానికి చెందిన శ్రీ కురుమళ్ల ఉమామహేశ్వరరావుకి బీమా చెక్కులను అందజేశారు. జన సైనికుల సమదికోత్సాహం తూర్పుగోదావరి జిల్లా పర్యటనకు విచ్చేసిన నాదెండ్ల మనోహర్‌కి పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరులో కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. తదుపరి తూ.గో.జిల్లా కొంతమూరు దగ్గర జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ నేతృత్వంలో జిల్లాకు చెందిన నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. ప్రతి గ్రామంలో జనసేన కార్యకర్తలు సమధికోత్సాహంతో స్వాగతం పలికారు. జనసేన శ్రేణులు పూల వర్షంతో, హారతులు ఇచ్చి ఆహ్వానించాయి. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు పితాని బాలకృష్ణ, వై.శ్రీనివాస్, కళ్యాణం శివ శ్రీనివాస్, మనుక్రాంత్ రెడ్డి, పాటంశెట్టి సూర్యచంద్ర, అత్తి సత్యనారాయణ, మేడా గురుదత్ ప్రసాద్, మర్రెడ్డి శ్రీనివాస్, తుమ్మల బాబు, వరుపుల తమ్మయ్య బాబు, పొలాసపల్లి సరోజ, వాసిరెడ్డి శివప్రసాద్, గంటా స్వరూప, చెరుకూరి రామారావు, చొప్పా చిన్నారావు, మణిరత్నం తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీలో సుబ్బారెడ్డి ఛైర్మన్‌గా అధర్మ పాలన

### తిరుపతి జనసేన నాయకులు

తిరుపతి (జనస్వరం) : ప్రపంచ ప్రసిద్ధి గాంచిన తిరుమల శ్రీవారి ఆలయంలో దశాబ్దాల కాలంగా ఉన్న ఏ పాలకమండలి చేయని, దోపిడిని దర్శనాలకు కొత్త పేర్లు జోడించి తద్వారా కోట్ల రూపాయలు టీటీడీకి అందుతుందని తిరుపతి జనసేన నాయకులు మీడియా ముఖంగా తెలియజేస్తున్నారు. ఈ ధనంతో చిన్నపిల్లల వైద్య సేవల పేరుతో సేవ చేస్తాం అంటూ... నేటి వైసిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన టిటిడి పాలకమండలి గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. ఛైర్మన్ సుబ్బా రెడ్డి పాలనలో పూర్తి అధర్మం కొనసాగుతున్నదని జనసేన పార్టీ తిరుపతి అసెంబ్లీ ఇంచార్జ్ కిరణ్ రాయల్ ఆరోపించారు. గతంలో రాజకీయ పార్టీలకు సంబంధించిన టీటీడీ పాలకమండలిలు కొనసాగించని ఆధర్మ పాలనను నేటి ఛైర్మన్ ధర్మారెడ్డి కొనసాగిస్తున్నారని విమర్శించారు. దోచుకోవడమే ధ్యేయంగా వైసిపి ఆశీస్సులతో శ్రీవారి ఆలయ ప్రతిష్టకు భంగం కలిగేలా వ్యవహరిస్తున్నారని దుయ్యంబట్టారు. శుక్రవారం బుక్ చేసుకునే ఉదయాస్తమాన సేవల దర్శనాన్ని ప్రవేశపెట్టి వాటిని బోర్డు మెంబర్లు పంచుకుంటూ కోట్ల రూపాయల వ్యాపారాలు చేసుకోవడం బాధాకరమన్నారు. కొత్త సినిమా టికెట్ల కోసం కొట్టుకున్నట్లు టీటీడీ పాలక మండలి సభ్యులు ఈ టికెట్ల




దందాలో కీచులాడుకోవడం. బోర్డు మెంబర్ల అవినీతి బాగోతం సోషల్ మీడియాలో వచ్చిన వీడియోను చూస్తే అర్థమవుతుందన్నారు. దీనిపై నిజానిజాలను భక్తులకు తెలియజేసి.. వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో ఉన్నట్లే ప్రైవేట్ హోటళ్లను కూడా కొనసాగించి ఇటు స్థానికుల బ్రతుకులను ఆటు భక్తుల ఆకలి రుచులను తీర్చాలని కోరారు. ఈ ప్రెస్ మీట్ కార్యక్రమంలో జనసేన సిటీ ప్రెసిడెంట్ రాజారెడ్డి, జిల్లా నాయకులు రాజేష్ యాదవ్, హేమ కుమార్, కీర్తన, బాబ్జి, సుమన్ బాబు, మునస్వామి, ఈశ్వర్ రాయల్, అమృత, కోమల్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# 217 జీఓతో 4 లక్షల మంది మత్స్యకారుల పొట్టగొట్టారు

**- జీవో గెజిట్ కూడా ప్రభుత్వం విడుదల చేసేసింది**

**- వైసీపీ ప్రభుత్వ నిర్ణయాన్ని జనసేన పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది**

**- మత్స్యకార గ్రామాలు సమస్యలతో అల్లాడుతున్నాయి**

**- మత్స్యకారులకు అండగా ఆదివారం పవన్ కళ్యాణ్ సభ**

**- మత్స్యకార అభ్యున్నతి యాత్రలో జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్**

**తూర్పు గోదావరి, (జనస్వరం) :** నాలుగు లక్షల మందికి పైగా మత్స్యకారుల పొట్టకొట్టే విధంగా జగన్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని జనసేన పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. తరాల తరబడి వేట సాగిస్తున్న వారి ఉపాధిని దూరం చేసే విధంగా జీవో 217 తీసుకురావడంతో పాటు దానికి సంబంధించి గెజిట్ కూడా తెచ్చేశారన్నారు. మత్స్యకార యువత భవిష్యత్తుపై ఆందోళనతో ఉన్నారన్నారు. ఆపదలో ఉన్న మత్స్యకారుల్ని ఆదుకోవడం కోసం ఆదివారం జరిగే బహిరంగ సభలో ప్రభుత్వాన్ని కదిలించే విధంగా పవన్ కళ్యాణ్ గళం విప్పుతారని తెలిపారు. సఖినేటిపల్లి వద్ద పంటు మీద గోదావరిని దాటి మనోహర్ నరసాపురంలో ప్రవేశించారు. ఆయన వెంట తూర్పు గోదావరి జిల్లా నాయకులు, పీఏసీ సభ్యులు కనకరాజు సూరి వచ్చారు. పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు, మత్స్యకార వికాస విభాగం ఛైర్మన్ బొమ్మిడి నాయకర్, జిల్లా నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పొన్నపల్లి ప్రాంతంలో పాదయాత్ర నిర్వహించి మత్స్యకార కుటుంబాలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ "జనసేన పార్టీ మత్స్యకార వికాస విభాగం ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు తూర్పు గోదావరి జిల్లాలోని మత్స్యకార గ్రామాల్లో అభ్యున్నతి యాత్ర అద్భుతంగా పూర్తి చేసుకుని పశ్చిమ గోదావరి జిల్లాలో అడుగు పెట్టాం. ఏ గ్రామానికి వెళ్లినా, ఏ పల్లెకి వెళ్లినా సమస్యలు స్వాగతం పలికాయి. ముఖ్యంగా ఈ ప్రభుత్వం మత్స్యకారుల విషయంలో చాలా అవమానకరంగా వ్యవహరిస్తోంది. పాదయాత్ర చేసినప్పుడు జగన్ రెడ్డి ముద్దులు పెట్టుకుంటూ ఇంటింటికీ తిరిగారు. అధికారంలోకి వచ్చాక మత్స్యకారుల గురించి ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఎక్కడా అభివృద్ధి లేదు. ఎక్కడ చూసినా సమస్యలు, ముఖ్యంగా మత్స్యకార గ్రామాల్లో ఆరోగ్య సమస్యలు, కనీస వసతులు లేకపోవడం, వేసవి రాకముందే గ్రామాల్లో విచ్చలవిడిగా కరెంటు కోతలు పెడుతూ ఇబ్బంది పెడుతున్న పరిస్థితి. జీవో 217తో 2500 మత్స్యకార సొసైటీలను నిర్వీర్యం చేయడానికి కంకణం కట్టుకున్నారు. ప్రభుత్వ నిర్ణయంతో మైదాన ప్రాంతంలో చేపల వేట సాగించే మత్స్యకారులు ఇబ్బంది పడతారు. మత్స్యకారుల సమస్యలపై ఆదివారం పవన్ కళ్యాణ్ బ్రహ్మాండమైన బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఇది ఒక ప్రాంతానికో, వర్గానికో సంబంధించిన సమస్య కాదు. మత్స్యకారుల సమస్యలపై ప్రభుత్వం దిగి వచ్చే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్కరూ స్పందించాలి" అని అన్నారు.

**ఐదో రోజు ఉభయ గోదావరి జిల్లాల్లో యాత్ర సాగిందిలా...**

మత్స్యకార అభ్యున్నతి యాత్ర ఐదో రోజు తూర్పు గోదావరి జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఈతకోట వద్ద ప్రారంభమయ్యింది. ప్రతి అడుగునా పార్టీ శ్రేణులు, మత్స్యకారులు బ్రహ్మరథం పడుతుండగా యాత్ర ముందుకు సాగింది. ప్రతి అడుగులో మత్స్యకారుల సమస్యలతో పాటు ప్రజలు ప్రస్తావించిన ప్రతి సమస్య పైనా మనోహర్ స్పందించారు. యర్రంశెట్టివారిపాలెంలో తాగునీటి, వంతెన సమస్యలపై గళం విప్పారు. అనంతరం రాజోలు, కేశవదాసుపాలెం మీదుగా అంతర్వేది చేరుకున్నారు. కేశవదాసుపాలెంలో దళిత నాయకులు జిల్లెల నరసింహారావు మనోహర్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. అనంతరం అంతర్వేది చేరుకున్నారు. అంతర్వేది గ్రామంలో పాదయాత్రగా బయలుదేరి వెళ్లి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం అంతర్వేది పల్లెపాలెం, గొంది గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించారు. మత్స్యకార మహిళలు, పెద్దలను పలుకరించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సఖినేటిపల్లి వద్ద పంటు మీదుగా గోదావరి దాటి పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రవేశించారు. గోదావరిలో మనోహర్‌కి మత్స్యకారులు పడవలకు, జనసేన జెండాలు కట్టుకుని స్వాగతం పలికారు. నరసాపురం రేవులో పార్టీ శ్రేణులు డప్పు చప్పుళ్ళు, బాణ సంచా పేలుళ్ల మధ్య ఘన స్వాగతం పలికాయి. గోదావరి గట్టున ఉన్న కొప్పనాతి కృష్ణమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పొన్నపల్లి, మాధవరం, వలందర్ రేవు ప్రాంతాల్లో పాదయాత్ర చేపట్టారు. వలందర్ రేవులో కొండలమ్మ అమ్మవారి దర్శనంతో ఐదవ రోజు యాత్ర ముగించారు. అనంతరం పాలకొల్లు చేరుకున్న నాదెండ్ల మనోహర్‌కి పీఏసీ సభ్యులు చేగొండి సూర్యప్రకాష్ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు ఘంటసాల వెంకటలక్ష్మి, శ్రీ రెడ్డి అప్పలనాయుడు, విడివాడ రామచంద్రరావు, కరాటం సాయి, గుండా జయప్రకాష్, రవి, చిర్రి బాలరాజు, చాగంటి మురళీకృష్ణ పార్టీ కార్యక్రమాల నిర్వహణ విభాగం ఛైర్మన్ కళ్యాణం శివశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి అప్పు ఇవ్వొద్దని కేంద్రమే చెబుతోంది

- బ్యాంకులను స్వయంగా హెచ్చరిస్తున్న దుస్థితి
- చెత్త పన్నులు వసూలు చేస్తూ చెత్త ప్రభుత్వంగా పేరు తెచ్చుకున్నారు
- రాష్ట్రంలో పాలన అత్యంత దయనీయంగా తయారయ్యింది.
- ముద్దులు పెట్టుకుంటూ తిరిగితే ప్రజలు నమ్మి ఓటు వేశారు
- ఒక వర్గానికే న్యాయం... రాజ్యాంగ విరుద్ధ పాలన
- వేసవి రాక ముందే అప్రకటిత విద్యుత్ కోతలు
- బటన్ నొక్కి మూడు రోజులైనా చేదోడు అందలేదు
- మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు పోలీసుల మీద దౌర్జన్యం చేస్తున్నారు
- తెనాలి అభివృద్ధి మనందరి బాధ్యత
- ఒక విజన్ తో ముందుకు వెళ్దాం
- తెనాలి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్



**తూర్పు గోదావరి (జనస్వరం) :** పాదయాత్రలు చేస్తూ అందరికీ ముద్దులు పెట్టుకుంటూ తిరిగితే జనం నమ్మి ఓటు వేశారని, అధికారంలోకి వచ్చాక నమ్మి ఓటు వేసిన ప్రజల్ని ముఖ్యమంత్రి నట్టేట ముంచారని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. చివరికి చెత్తపై పన్నులు వసూలు చేస్తూ చెత్త ప్రభుత్వంగా పేరు సంపాదించారన్నారు. జగన్ రెడ్డి రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టారనీ, రాష్ట్రానికి అప్పు ఇవ్వొద్దని స్వయానా కేంద్ర ప్రభుత్వం హెచ్చరించడం అందుకు నిలువెత్తు నిదర్శనమన్నారు. గురువారం తెనాలి నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా పార్టీ మండల కమిటీలకు ఎంపికైన సభ్యులకు నియామక పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "రాష్ట్రంలో పరిపాలన అత్యంత దయనీయంగా తయారయ్యింది. రాష్ట్రాన్ని అప్పుల సుడిలో ముంచేశారు. ఆర్థిక పరిస్థితి ఊహించనలవికాని చందంగా ఉంది. 2014 రాష్ట్ర విభజన నాటికి రూ. 97 వేల కోట్లుగా ఉన్న అప్పులు కాస్తా ఇప్పుడు రూ. 6 లక్షల 72 వేల కోట్లకు చేరింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అప్పులు ఇచ్చేటప్పుడు జాగ్రత్త, ఒకటికి పదిసార్లు ఆలోచించుకుని ఇవ్వండి అంటూ బ్యాంకులను కేంద్ర ప్రభుత్వం అధికారికంగా హెచ్చరిస్తుంది అంటే రాష్ట్రాన్ని ఎలాంటి దుస్థితికి తీసుకువచ్చారో అర్ధం అవుతుంది.

**- అడుగడుగునా అవినీతి**

అప్పులు చేసి సంక్షేమం ముసుగులో మీరు ఇస్తున్న పప్పు బెల్లాలు అందరికీ సమంగా అందుతున్నాయా అంటే అదీ లేదు. మత్స్యకారులకు రూ. 10 వేలు ఇస్తుంటే వాలంటీర్లో, ఇంకో వ్యవస్థో అక్కడే రూ. 4 వేలు లాగేసుకుంటున్నారు. అడుగడుగునా అవినీతి రాజ్యమేలుతోంది. అసలు మీరు దేని కోసం అధికారంలోకి వచ్చారు. ఇందుకోసమేనా ప్రజలు మిమ్మల్ని అంత మెజారిటీ ఇచ్చి గెలిపించింది.

**- ముఖ్యమంత్రి రోజువారీ సంపాదన తెలిస్తే ఆశ్చర్యం వేస్తుంది.**

రాష్ట్రంలో పరిస్థితులు ఎంత అస్తవ్యస్తంగా ఉన్నాయంటే తాగుబోతులు కూడా తిడుతున్నారు. మేము ఏం మందు తాగాలో చెప్పడానికి 'ఆయనెవరు? మా ఆరోగ్యం పరిస్థితి ఏంటి ? అతనమ్మే బ్రాండ్లు ఎందుకు తాగాలని అడుగుతున్నారు. ఈ వ్యాపారం మీద ప్రతి రోజు ముఖ్యమంత్రి ఎంత సంపాదిస్తున్నాడో తెలిస్తే ఆశ్చర్యం వేస్తుంది. ప్రజలు కూడా అర్ధం చేసుకోవాలి. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు పూర్తయ్యింది. సంక్షీమ పథకాలు కొంత మందికే అందుతున్నాయి. ఒక వర్గానికే న్యాయం చేస్తున్నారు. ఇది ప్రజాస్వామ్య, రాజ్యాంగ విరుద్ధం.

**- విద్యుత్ కోతలకు సిద్ధం కావాలని సకల శాఖల సలహాదారుడు ముందే చెప్పారు.**

రాష్ట్రాన్ని అన్ని రకాలుగా అంధకారంలోకి నెడుతున్నారు. మొన్న తూర్పుగోదావరి జిల్లా మత్స్యకార గ్రామాల్లో పర్యటిస్తుంటే కరెంటు ఉండడం లేదు అని చెబుతున్నారు. మూడు గంటలపాటు అనధికార పవర్ కట్ చేస్తున్నారు. భవిష్యత్తులో కరెంటు కోతలకు సిద్ధం అవ్వమని ప్రభుత్వ సకల శాఖల సలహాదారుడు అప్పుడే చెప్పేశారు. వేసవి రాకముందే పరిస్థితి ఇలా ఉంది అంటే ఎండలు ముదిరాక పరిస్థితి ఎలా ఉంటుందో అర్ధం చేసుకోండి. పవర్ కట్లతో పాటు మరో రెండు మూడు నెలల్లో విద్యుత్ చార్జీలు కూడా ఎవరూ ఊహించని స్థాయిలో పంచేసేందుకు ఈ ప్రభుత్వం సిద్ధమవుతోంది. ట్రూ అప్ దార్జీల పేరిట భారీగా వసూలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు సమాచారం ఉంది. రైతు భరోసా కేంద్రాలు దళారీ వ్యవస్థలుగా మారిపోయాయి. విత్తనాల కొనుగోలు నుంచి ఎవ్వరూ ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేదని ప్రగల్భాలు పలికారు. ఇప్పుడు చూస్తే యూరియా కోసం రైతులు రోడ్డెక్కుతున్న పరిస్థితి. యూరియా బ్లాక్ మార్కెట్ అయిపోయింది. మహిళల్ని ఓటీఎస్. పేరుతో. వేధిస్తున్నారు. బి కట్టకపోతే డ్వాక్రా పొదుపు మొత్తాల నుంచి లాగేసుకుంటామంటున్నారు. జగనన్న చేదోడు కార్యక్రమం అన్నారు. బటన్ నొక్కి అకౌంట్లలోకి డబ్బు వెళ్లిపోయిందన్నారు. ఎంత మంది అకౌంటల్లో జమ అయ్యింది. మూడు రోజులు గడచింది ఇప్పటి వరకు ఎవరికీ చేదోడు అందలేదు. ఈ నెల కొంత మంది. ప్రభుత్వ ఉద్యోగులకు. జీతాలు 15, 16 తేదీల్లో వచ్చాయి. రాష్ట్ర చరిత్రలోన్ అత్యంత చెత్తపాలనగా గుర్తింపు తెచ్చుకున్నారు.

**- అధికారంలోకి వచ్చాక బాధ్యతలు విస్మరించారు**

సామాన్యులు, ఉద్యోగస్తులు ఎంతో నమ్మకంతో ఓటు వేసి మిమ్మల్ని గెలిపిందారు. ఓటు వేయడం వారు చేసిన తప్పు కాదు. ప్రజలు విశ్వాసంతో గెలిపిస్తే ముఖ్యమంత్రి గారికి మాత్రం ప్రజల మీద విశ్వాసం లేదు. మొన్న ఆందోళనల సమయంలో ఉద్యోగులు చెప్పారు బటన్ నొక్కి ఒక్కొక్కరు వంద ఓట్లు వేశామని. వాళ్లకి మీరు ఏం చేశారు. ప్రతిపక్షంలో ఉండగా వాద్దానాలు, ఇచ్చి రెచ్చగొట్టారు. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సీపీఎస్ రద్దు చేస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మీ బాధ్యతను మీరు విస్మరించారు. పోలీసు యంత్రాంగాన్ని ఉపయోగించి వారిని ఇబ్బందులకు గురి చేశారు. ఇప్పుడు అదే పోలీసుల్ని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు చొక్కాలు పట్టుకుంటున్న పరిస్థితి. మీ నుంచి ప్రజలు కోరుకుంది ఇదేనా? ఒక మంత్రి సి.ఐ. కాలర్ పట్టుకుంటాడా? ఇదేం బరితెగింపు. ముఖ్యమంత్రికి రాష్ట్ర ప్రజల అవసరాలు పట్టవా? ఆ విషయంలో ఆయన తండ్రిని చూసి చేర్చుకోవాలి. నిత్యం ఉదయం ఇంటికి వచ్చిన వారిని కలిసి వారి అవసరాలు తీర్చే వారు. అధికారంలోకి వచ్చి మూడేళ్లలో ఈయన ఎవరికైనా కనబడ్డారా? ఆ మధ్య ప్రకాశం జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన అని వీధి వ్యాపారాలన్నింటినీ తరలించివేశారు. ప్రజలంటే మీకందెకంత భయం. ఎందుకు ధైర్యంగా ప్రజల్లోకి రాలేకపోతున్నారు. మంత్రులు ఎందుకు మాట్లాడలేకపోతున్నారు? అన్నింటికీ ఒక్కరే మాట్లాడుతారు. సకల శాఖల సలహాదారు అన్నీ ఆయనే నడిపిస్తూ ఉంటారు.

**- ప్రజలు మీ కులాన్ని చూసి ఓట్లేశారా?**

మాట్లాడితే కులాల ప్రస్తావన తీసుకువస్తారు. కొన్ని కులాలు ఓట్లు వయరంటూ కావాలని పక్కన పెడుతున్నారు. ప్రజలు మీకు కులం చూసే ఓట్లు వేశారా? కొన్ని గ్రామాల్లో జరిగిన సంఘటనలు గురించి పోలీస్ అధికారులతో మాట్లాడితే... ప్రతి అడుగులో సమాజాన్ని చీల్చే విధంగా ముందుకు వెళ్తున్నారు. అధికారంలో ఉన్న వారే అలా చేస్తుంటే సమాజం ఎలా కలసి ఉంటుంది. కావాలని కేసులు పెట్టంచి వేధించడం ఏంటి? అసలు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించి ఉంటే మీరు ఉండే వారే కాదు. జనసేన పార్టీ కనబడకుండా ఉండడం కోసం స్థానిక ఎన్నికల ప్రక్రియ మొత్తం ఉద్దేశ్యపూర్వకంగా మూడు రోజుల్లో పూర్తి చేశారు. ఈ వేదిక మీద కూర్చున్న ప్రతి ఒక్కరు వీర పోరాటం చేశారు. ఎన్నికల సందర్భంగా అధికార పార్టీ ఎన్ని కుయుక్తులు పన్నిందో? గెలిదాక మా నాయకుల్ని పార్టీలు మారమని ఎలాంటి ఒత్తిళ్లు తెచ్చారో మాకు తెలుసు? అధికార పార్టీలో ఎమ్మెల్యేలకే దిక్కు లేదు ఎంపీటీసీలు ఏం చేస్తారు? శాసనసభ్యుడు ఒక్క రోడ్డు వేయించుకోలేని పరిస్థితి. సర్పంచుల నిధులన్నీ లాగేసుకున్నారు. మంత్రులు మాట్లాడలేకపోతున్నారు.

**- అభివృద్ధికి జనసేన కట్టుబడి ఉంది**

రాజకీయ జీవితం కేవలం పదవుల కోసం కాదు. పదవులు ఆశించడంలో తప్పులేదు. మన ప్రయాణంలో ఎంత నిజాయతీ అన్నదే ముఖ్యం. మీ ప్రాంత అభివృద్ధికి ఎంత వరకు కట్టుబడి ఉంటారన్నది ప్రశ్నించుకోవాలి. మొన్ననే మహా నాయకులు దామోదరం సంజీవయ్య శతజయంతి ఉత్సవాలు జరుపుకున్నాం. ఆయనకు గుర్తింపు లేదు. ఎంత అన్యాయం. ముఖ్యమంత్రిగా పని చేసి సామాన్యుడిగా బతికిన వ్యక్తి. చివరి రోజుల్లో రేకుల షెడ్డులో నివసించారు. అలాంటి వారి వల్లే ఎంతో కొంత నిజాయతీ బతికి ఉంది. జనసేన పార్టీగా మన వరకూ మనం మన ప్రాంత అభివృద్ధి జరగాలి అన్న పట్టుదలతో పని చేస్తున్నాం. మొన్న మాచర్ల వచ్చే సందర్భంలో పల్నాడులో రహదారుల దుస్థితి చూస్తే బాధ కలిగించింది. మన రాష్ట్రంలో అసలు అభివృద్ధి ఎక్కడ ఉంది? ఒకప్పుడు తాగడానికి నీరు లేక ఫ్లోరైడ్ సమస్యతో ఇబ్బంది పడిన నల్గొండ లాంటి చోట ఉహించని విధంగా అభివృద్ధి జరిగింది.

**- పాలాభిషేకాలు చేశారు... రోడ్డు మాత్రం పూర్తి కాలేదు**

మన తెనాలి విషయానికి వస్తే... జీవో వచ్చేసింది. మంగళగిరి వరకు నాలుగు లైన్ల రోడ్డు వచ్చేసిందన్నారు. పాలాభిషకాలు చేయాలంటూ హడావిడి చేశారు. ఇప్పటి వరకు ఉన్న రహదారినే పూర్తి చేయలేదు. రాష్ట్రంలో చూస్తే కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు, చేసుకుంటున్న పరిస్థితి. మూడు సార్లు టెండర్లు పిలిచినా రోడ్లు వేసేందుకు ఎవ్వరూ ముందుకు రాని దుస్థితి. రహదారుల దుస్థితిని ముఖ్యమంత్రికి తెలియచేసేందుకు మన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చెప్పిన విధంగా డిజిటల్ క్యాంపెయిన్ నిర్వహిస్తే – హడావిడిగా ప్రెస్ మీట్లు పెట్టి రూ.2 వేల కోట్ల మంజూరు చేశామన్నారు. అప్పు దొరకగానే వేస్తామన్నారు. ఇప్పుడు జున్ లో మొదలు పెడతామంటున్నారు. జూన్‌లో వర్షాకాలం మొదలైతే రోడ్లు ఎలా వేస్తారు?

**- తెనాలిలో ఒక విజన్‌తో ముందుకు వెళ్లాం**

గతంలో తెనాలిలో ఒక విజన్‌తో ముందుకు వెళ్లాం. గుంటూరు లాంటి నగరంలో ఉండేవారు సైతం తెనాలి వచ్చి ఉండాలి అనుకునే విధంగా మార్చేందుకు ఓ ప్రణాళిక సిద్ధం చేశాం. తెనాలికి వ్యవసాయంతో మంచి పేరు తెచ్చిన వారు ఉన్నారు. అభివృద్ధి కోరే ఒక సామరస్య వాతావరణం ఉండేది. గడచిన పదేళ్లలో పరిస్థితులు చూస్తుంటే బాధేస్తుంది. అభివృద్ధి శిలా ఫలకాలకే పరిమితం కాకూడదు, 8 ఏళ్లలో ఒక్క కొత్త రోడ్డు వేశారా? ప్రజలు అంత మెజారిటీ ఇచ్చి గెలిపించింది ఇందుకేనా? అప్పట్లో ప్రజలకు ఏ సమస్య బి వచ్చినా పరిష్కారానికి ఎమ్మెల్యే ఇల్లు చిరునామాగా ఉండేది. కొల్లిపర మండలంలో అభివృద్ధి చేసి చూపాం. గ్రీపెన్స్ ఏర్పాటు చేసి 21 రోజుల్లో సమస్యలన్నీ పరిష్కరించాం. ఎవరు ఓటు వేశారు పయలేదు అన్న బేధం లేకుండా అందర్నీ సమంగా చూశాం. రూ. 100 కోట్లతో రక్షిత మంచినీటి పథక తెచ్చాం. 2050 వరకు నీటికి ఇబ్బంది లేకుండా అన్ని డివిజన్లకు కుళాయిలు వేశాం. కొల్లిపర మండలంలో భూగర్భ జలాల్లో ఫ్లోరోసిస్ గుర్తించి రూ.30 కోట్లతో రాష్టంలో మొట్టమొదటి డిజిటల్ లైబ్రరీ పెదరావూరులో ఏర్పాటు చేశాం. ఇప్పటి నాయకులు అభివృద్ధి గురించి మాట్లాడమంటే ప్రతి మండలానికి రక్షిత మంచినీటి పథకం ఏర్పాటు చేశాం. కేంద్రీయ విద్యాలయం తెచ్చాం...

**- కాన్సరెన్సులు పెట్టి బూతులు**

తిట్టుకుంటూ రోడ్ల మీద తిరుగుతున్నారు. భారత దేశంలోనే తడి చెత్త పొడిచెత్త కేంద్రాన్ని తెనాలిలో ఏర్పాటు చేశాం. రూపాయి తీసుకోకుండా ఇంటింటికీ రెండు బక్కెట్లు ఇచ్చాం. గతంతో పోలిస్తే ఇప్పుడు నిధులు ఎక్కువగానే ఉన్నాయి. రాష్ట్ర బడ్జెట్ రెండు లక్షల కోట్లకు చేరినా ఎందుకు సామాన్యుడిని ఇబ్బంది పెడుతున్నారు. ప్రజలు ఆలోచిస్తున్నారు.

**- తెనాలి అభివృద్ధి మనందరి బాధ్యత.**

మీతో నేను నిలబడతాను. ఎవరైనా తెనాలిలో ఉన్న సౌకర్యాలు చూసి అంతా ఇక్కడికి రావాలనేలా ప్రయత్నం చేశాం. నిధులు సమకూర్చినా ఏమీ చేయలేకపోయారు. ఇప్పుడున్న వారు అంతా ధన దాహంతో ఇసుకలో, లిక్కర్లో దోచేస్తున్నారు. మళ్లీ తెనాలికి ఆ పండుగ వాతావరణం తీసుకువద్దాం. అభివృద్ధి సంక్షేమం రెండూ అందేలా చూద్దాం. ప్రతి ఒక్కరినీ కలిసి భవిష్యత్తులో పవన్ కళ్యాణ్ రూపంలో మంచి నాయకత్వాన్ని రాష్ట్రానికి తేవాలి. ప్రజల కోసం నిజాయితీగా స్పందించే వ్యక్తి పవన్ కళ్యాణ్. కొంత మంది అధికారం కోసం కుటుంబం కోసం పని చేస్తారు. ఆయన ఎంత కష్టపడితే మనం ఇలా కూర్చున్నాం. ఒక సంకల్పంతో పోరాట యాత్ర మొదలు పెట్టారు. పార్టీ నిర్మాణం సామాన్య విషయం కాదు.

# కళ్యాణదుర్గంలో క్రియాశీలక సభ్యత్వ నమోదు గురించి అవగాహన

**అనంతపురం (జనస్వరం) :** కళ్యాణదుర్గం మండలంలో విట్లంపల్లి గ్రామంలో అనంతపురం జిల్లా కార్యదర్శి లక్ష్మీ నరసయ్య, కళ్యాణదుర్గం మండలం అధ్యక్షుడు షేక్ మొహిద్దీన్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం గురించి వివరించి క్రియాశీలక కరపత్రాలు ఇవ్వడం జరిగింది. సామాన్య ప్రజలకు జనసేన సిద్ధాంతాలను, పవన్ కళ్యాణ్ ఆశయాలను వివరిస్తూ జనసేనపార్టీ ఆవశ్యకతను వివరించడం జరిగింది. గ్రామాల్లో పార్టీ బలోపేతం కోసం చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ధనుంజయ్ మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు మండల సంయుక్త కార్యదర్శి వెంకటేశు జనసైనికులు పాల్గొన్నారు.



# జగన్ రెడ్డి ఇప్పుడు పాదయాత్ర చేయాలి

- **ప్రజల ఆవేదన, ప్రభుత్వ వైఫల్యం తెలుస్తాయి**
- **అర్హులైన మత్స్యకారులకీ లబ్ధి అందటం లేదు**
- **జనసేన మత్స్యకార వికాస విభాగం తరపున ప్రత్యేక ఫోన్ నెంబర్**
- **చెత్త పన్ను కట్టలేదని చెత్త ఇళ్ల ముందు వేస్తున్నారు**
- **కాకినాడలో మీడియా సమావేశంలో జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్**

**తూర్పు గోదావరి, (జనస్వరం) :** మత్స్యకార ప్రాంతాలను ప్రభుత్వం డంపింగ్ యార్డులుగా మార్చేసిందని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ఆవేదన వ్యక్తం చేశారు. చెత్త పన్ను కట్టలేదని ఇళ్ళ ముందే చెత్తపడేసి వెళ్లడం సమంజసం కాదన్నారు. తీర ప్రాంతంలో ఉన్న 560 మత్స్యకార గ్రామాల్లో తాగు నీటి సమస్య, ఆరోగ్య సమస్యలు తీవ్రంగా వేధిస్తున్నాయన్నారు. నిజంగా ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి మత్స్యకారులపై ప్రేమ ఉంటే వారి సమస్యల పరిష్కారానికి ఇప్పుడు పాదయాత్ర చేయాలని ఛాలెంజ్ చేశారు. అర్హులైన చాలామంది. మత్స్యకారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదని, మత్స్యకారులు తమ సమస్యలు చెప్పుకోవడానికి పార్టీ తరపున మత్స్యకార వికాస విభాగం ఆధ్వర్యంలో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తున్నామని, దానికి సమాచారం అందించాలని కోరారు. కాకినాడ ముత్తా క్లబ్‌లో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "మత్స్యకారుల అభివృద్ధి, అభ్యున్నతి కోసమే ఈ యాత్ర చేపట్టాం. కాకినాడ రూరల్ నియోజకవర్గం సూర్యారావుపేటలో మొదలైన పాదయాత్ర పరదేశమ్మపేట వరకు సాగింది. ఏడు మత్స్యకార ప్రాంతాల్లో పర్యటించి అనేక సమస్యలు తెలుసుకున్నాం.

**- హామీలకు భిన్నంగా పాలన**

పాదయాత్ర సమయంలో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి మత్స్యకారులకు అనేక హామీలు ఇచ్చారు. కాలుష్యం వెదజల్లే దివీస్ కంపెనీని బంగాళాఖాతంలో కలిపేస్తాం అని మాట ఇచ్చారు. ఇప్పుడు ఆ మాట ఏమైంది? ఆయన ఇచ్చిన వాగ్దానాలకు భిన్నంగా పాలన సాగుతోంది. ప్రభుత్వం శాసనసభలో చేసిన ప్రకటనలకు కూడా విలువ లేకుండా పోయింది. మత్స్యకారులకు అందించాల్సిన ఆర్థిక సాయంలో కూడా అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వేట విరామం ఉన్న సమయంలో ప్రభుత్వం మత్స్యకార భరోసా కింద రూ. 10వేలు ఇస్తామని ప్రకటించింది. మన రాష్ట్రంలో వేటకు వెళ్లేవాళ్లు దాదాపు 2.5 లక్షల మంది ఉంటే ప్రభుత్వం కేవలం 1.39 లక్షల మందిని అర్హులుగా గుర్తించింది. 1 లక్ష 6 వేల మందికే ఆ భృతి ఇచ్చారు. చాలా మంది అర్హులకు సాయం అందలేదు. డీజిల్ సబ్సిడీ కూడా చిత్తశుద్ధితో ఇవ్వడంలేదు. అర్హులైనా ఏ కారణంతో సాయం అందలేదో, లిస్టులో ప్రకటించి కూడా ఇవ్వలేదు. ఈ సమస్యలు ఎదుర్కొంటున్న వారు జనసేన టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి సమాచారం ఇవ్వొచ్చు

**- ప్రేమ ఉంటే బడ్జెట్ కేటాయింపులు ఎందుకు తగ్గుతున్నాయి**

సముద్రంలో వేటకు వెళ్లి దురదృష్టవశాత్తు మృతి చెందితే కుటుంబానికి రూ.10 లక్షలు ఇస్తామని ఎన్నికల ముందు ముఖ్యమంత్రి జగన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆయన ముఖ్యమంత్రి అయ్యాక కేవలం రూ. 5 లక్షలు మాత్రమే ఇస్తున్నారు. నిజంగా మత్స్యకారులపై ప్రేమ ఉంటే ప్రతి ఏడాది ఆ శాఖకు బడ్జెట్ కేటాయింపులు ఎందుకు కుదిస్తున్నారో చెప్పాలి. ఒక వైపు డీజిల్ ధరలు పెరుగుతుంటే... ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ మాత్రం పెరడగం లేదు. సముద్రంలో వేటకు వెళ్ల మత్స్యకారులకు డీజిల్ పై రూ.9 సబ్సిడీ మాత్రమే ఇస్తున్నారు. అది కూడా అందరికీ దక్కడం లేదు. వేటకు వెళ్లినప్పుడు 3వేల లీటర్ల డీజిల్ అవసరమైతే కేవలం 300 లీటర్లు మాత్రమే ఇస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో అది కూడా ఇవ్వడం లేదు. దీంతో ఖర్చులు భరించలేని స్థితిలో చాలా మంది మత్స్యకారులు వేట మానేస్తున్నారు. కొందరు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లిపోతున్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ఏటా 25వేల మంది మత్స్యకారులు పక్కరాష్ట్రాలకు వలస పోతున్నారంటే పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

**- నైపుణ్యం లేదని చెప్పి గంగపుత్రులకు అన్యాయం చేసింది**

సముద్రం లోపల వేట కొనసాగించేందుకు వీలుగా రూ. 80 లక్షలు విలువైన వెస్సెల్ బోట్లు సబ్సిడి కింద ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం అద్భుతమైన పథకం తీసుకొచ్చింది. బోటు కొనుక్కోవడానికి 50 శాతం సబ్సిడి ఇచ్చి, మిగిలిన రూ. 40 లక్షల్లో లబ్ధిదారులు 10 శాతం అంటే రూ. 4 లక్షలు చెల్లిస్తే చాలు బోటు వచ్చేలా పథకాన్ని తీసుకొచ్చి, తీరం ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలకు సమాచారం పంపించారు. మత్స్యకారులను ప్రోత్సహించడానికి ఇలాంటి అద్భుతమైన పథకం కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం మా రాష్ట్రంలో వెస్సెల్ బోట్లుపై వేటకు వెళ్లే నైపుణ్యం గలవారు లేరని సమాచారం అందించింది. గుజరాత్ రాష్ట్రానికి 150 బోట్లు వెళ్లిపోయాయి. మన మత్స్యకారులు నష్టపోయారు. ఫిష్ స్టాల్స్ పెడతామని చెబుతున్న ఈ ప్రభుత్వం ఎప్పటి నుంచో ఉన్న ఫిష్ మార్కెట్ ప్రాంగణాలను కూల్చింది. నిన్నటి రోజున యాత్ర చేస్తుంటే మత్స్యకార యువకులు ఈ విషయాన్ని చెప్పి ఆవేదన చెందారు. సూర్యారావుపేట ప్రాంతంలో గంగపుత్రుల ఇళ్లని కూల్చేశారు... కనీసం పరిహారం చెల్లించలేదు.

**- జీవో నెం. 217ను ఎందుకు ఉపసంహరించుకోలేదు?**

వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన జి.ఒ.217తో సుమారు 4.5 లక్ష మంది మత్సకారుల ఉనికి, ఉపాధి ప్రమాదంలో పడింది. చెరువులు ఆన్లైన్ ద్వారా వేలం నిర్వహిస్తే 2500 మత్స్యకార సంఘాలు నిర్వీర్యం అవుతాయి. వందల ఎకరాల చెరువులు ఉన్న బడా ఆసాములే వాటి హక్కులు దక్కించుకుంటారు. మత్స్య సంపద మీదే ఆధారపడి జీవనం సాగిస్తున్న మత్స్యకారుల జీవితాలు అన్యాయం అయిపోతాయి. ఈ జీవోపై మత్స్యకారుల నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేకత రావడంతో తాత్కాలికంగా పక్కన పెట్టారు తప్ప ఈ రోజుకు ఉపసంహరించుకోలేదు. మత్స్యకార సమస్యల అధ్యయనానికి మత్స్యకార అభ్యున్నతి యాత్ర చేస్తుంటే పాలకులు ఎందుకు భయపడుతున్నారు. యాత్ర మొదలైన ఒక్క రోజుకే అంత ఆందోళన ఎందుకు? ప్రతి పేటలో జనసేన పార్టీ జెండా పట్టుకుంటున్న ప్రతి కార్యకర్తను ఇబ్బందులుపెడుతున్నారు.

**- గంగవరం పోర్టును ఎందుకు అమ్మేసింది?**

ఫిషింగ్ హార్బర్లు, జెట్టీలు, పోర్టులు ఏర్పాటు చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం ప్రతి ఏటా బడ్జెట్ లో ఎందుకు కేటాయింపులు తగ్గిస్తోంది. గంగవరం పోర్టును ఎందుకు అమ్మేసింది? చివరకు డ్వాక్రా సంఘాలు దాచుకునే డబ్బులను కూడా మళ్లించడానికి ప్రయత్నాలు చేస్తోంది. ఈ నెల 19వ తేదీ వరకు మత్స్యకార అభ్యున్నతి యాత్ర కొనసాగుతుంది. యాత్రలో భాగంగా సేకరించిన డేటాను పవన్ కళ్యాణ్‌కి అందిస్తాం. ఆయన 20వ తేదీన నరసాపురంలో జరిగే బహిరంగ సభలో దీనిపై మాట్లాడతారు. సమస్యలపై మాట్లాడమే కాకుండా వాటిపై పార్టీ విధానాలను కూడా వెల్లడిస్తారు. అలాగే మత్స్యకారుల అభ్యున్నతికి పార్టీ తరపున భవిష్యత్తులో ఎలాంటి కార్యక్రమాలు చేపట్టబోతున్నామనే విషయాలు వెల్లడిస్తార"ని తెలిపారు.

**- దామోదరం సంజీవయ్యకు ఘనంగా నివాళి**

అంతకుముందు ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాదెండ్ల మనోహర్ దామోదరం సంజీవయ్య చిత్రపటానికీ పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. విద్యాదాత దివంగత మల్లాడి సత్యలింగం నాయకర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పీఏసీ సభ్యులు పంతం నానాజీ, ముత్తా శశిధర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. విజయ్ కుమార్, తూ.గో.జిల్లా అధ్యక్షుడు కందుల దుర్గేశ్, మత్స్యకార వికాస విభాగం ఛైర్మన్ బి.నాయకర్, నాయకులు శెట్టిబత్తుల రాజబాబు, తుమ్మల రామస్వామి, వరుపుల తమ్మయ్య బాబు, డా శ్రీనివాస్, ఆకుల ప్రవీణ్, పాటంశెట్టి సూర్యచంద్ర, మర్రెడ్డి శ్రీనివాస్, సంగిశెట్టి అశోక్, బండారు శ్రీనివాస్, బి.శివదత్, వేగుళ్ల లీలాకృష్ణ వాసిరెడ్డి శివ ప్రసాద్, తలాటం సత్య, పి.సరోజ, కళ్యాణం శివ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల కష్టాలు గాలికొదిలి..

# ముఖ్యమంత్రి చేపలు అమ్ముకోవడం ఏమిటి?

- **మత్స్యకారుల సర్వతోముఖాభివృద్ధి జనసేన లక్ష్యం**
- **సూర్యారావుపేటలో మత్స్యకార అభ్యున్నతి యాత్ర ప్రారంభించిన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్**

**తూర్పు గోదావరి (జనస్వరం) :** మత్స్యకారులను ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడేయాల్సిన ముఖ్యమంత్రే వారి కడుపు కొట్టే విధంగా చేపలు అమ్ముకోవడం ఏమిటని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు, చేసిన వాగ్ధానాలు ఇప్పుడు ఎందుకు నెరవేర్చలేక పోతున్నారని ప్రశ్నించారు. జనసేన పార్టీ అధికారంలోకి వస్తే మత్స్యకారుల అభివృద్ధి, అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తుందని హామీ ఇచ్చారు. వారి సర్వతోముఖాభివృద్ధి పార్టీ లక్ష్యమన్నారు. జనసేన పార్టీ మత్స్యకార వికాస విభాగం చేపట్టిన మత్స్యకార అభ్యున్నతి యాత్రను ఆదివారం ఉదయం కాకినాడ రూరల్ నియోజకవర్గం, సూర్యారావుపేటలో ప్రారంభించారు. తొలుత స్థానిక మారమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్టీ పీఏసీ సభ్యులు పంతం నానాజీ, ముత్తా శశిధర్, పితాని బాలకృష్ణ మత్స్యకార వికాస విభాగం ఛైర్మన్ బొమ్మిడి నాయకర్, తూ.గో. జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేశ్, నెల్లూరు జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ రెడ్డి, కార్యక్రమాల నిర్వహణ కమిటీ కన్వీనర్ కళ్యాణం శివ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "మత్స్యకా రుల అభివృద్ధి, అభ్యున్నతి కోసం పార్టీలో ప్రత్యేక విభాగాన్ని అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఏర్పాటు చేశారు. ఈ ప్రత్యేక విభాగం ఏర్పాటైన దగ్గర నుంచి తీర ప్రాంతాల్లో నివసించే మత్స్యకారుల స్థితిగతులు, వారి సమస్యలు, ఇబ్బందులు తెలుసుకొని వాటి పరిష్కారం దిశగా కృషి చేస్తుంది.

**200 కుటుంబాలను ఖాళీ చేయించిన మంత్రి పరిహారం మాట మరిచారు**

అభివృద్ధి పేరిట స్థానిక శాసనసభ్యుడు, మంత్రి దగ్గరుండి దాదాపు 200 మత్స్యకార కుటుంబా లను ఇక్కడ నుంచి ఖాళీ చేయించి తరలించారు. వారికి తగిన నష్టపరిహారం ఇస్తామని అప్పుడు హామీ ఇచ్చారు. నేడు పరిహారం మాట మరిచారు. ఇప్పటి వరకు వారికి న్యాయం జరగలేదు. మంత్రి అయి ఉండి కూడా కూలీ పనులు చేసుకునే మత్స్య కారుల కుటుంబాల్లో ధైర్యం నింపకపోవడం చాలా దురదృష్టకరం. భవిష్యత్తులో జనసేన పార్టీ అధికా రంలోకి వస్తే ఈ ప్రాంతంలో మౌలిక సదుపా యాలు, మహిళల కోసం మరుగుదొడ్లు, పాఠ శాలల ఏర్పాటు కోసం మత్స్యకార వికాస విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తాం. ఆ హామీ ఏమైంది సీఎం సముద్రంలో వేటకు వెళ్లి దురదృష్టవశాత్తు మృతి చెందితే కుటుంబానికి రూ. 10 లక్షలు ఇస్తామని ఎన్నికల ముందు సీఎం జగన్ రెడ్డి హామీ ఇచ్చారు. అధికారంలోకి రెండు న్నరేళ్లు దాటినా ఈ రోజు వరకు కేవలం 64 కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున మాత్రమే నష్టపరిహారం అందించారు. గత ఏడాది అయితే ఒక్క కుటుంబానికి కూడా ఎక్స్ గ్రేషియా అందిం చలేదు. పవన్ కళ్యాణ్ అధికారంలో లేకపోయినా ఈ రోజు ప్రమాదవశాత్తు మృతిచెందిన జనసైని కుల కుటుంబానికి రూ.5 లక్షల బీమా అందిస్తు న్నారు. అధికారంలేని పవన్ కళ్యాణ్ అంత చేస్తున్న ప్పుడు అధికారంలో ఉండి ప్రభుత్వం ఎందుకు రూ. 10 లక్షలు ఇవ్వలేకపోతుంది. మత్స్యకారుల అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ చిత్తశుద్ధితో కృషి చేస్తుంది. యువతకు ఉపాధి కల్పించేలా, మత్స్యకార కుటుంబాల్లో భరోసా నిం పేటట్లు పనిచేస్తాం. మహిళలు రోడ్లపై కూర్చొని చేపలు అమ్ముతున్నారు. వారి జీవన విధానం మారే లా చిన్న చిన్న స్టోరేజీలు ఏర్పాటు చేస్తాం" అని హామీ ఇచ్చారు.

**వేలాదిగా మత్స్యకారులు... జనసైనికులు**

సూర్యారావుపేటలో మొదలైన యాత్ర వలసపాకల, గంగరాజు నగర్ మీదుగా సాగుతోంది. వేలాదిగా మత్స్యకారులు, జనసైనికులు, పాల్గొన్నారు.

# మదనపల్లి జిల్లా చేయాలి

## నిరసనకు జనసేన మద్దతు

**మదనపల్లి (జనస్వరం) :** మదనపల్లి జిల్లా కావాలని మదనపల్లి జిల్లా సాధన జేఏసీ ఆధ్వర్యంలో మదనపల్లెలో 25 రోజులుగా జరుగుతున్న నిరసన కార్యక్రమం తెలిసిందే. ఈ కార్యక్రమాలకు జనసేన తరపున మద్దతుగా చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత పాల్గొంతున్నారు. ఆమె మాట్లాడుతూ మదనపల్లిని జిల్లాకు తగ్గ అర్హతలు ఉన్నాయని, మదనపల్లిని నియోజకవర్గంలోని చుట్టుపక్కల గ్రామాల రైతులకు, పట్టణ ప్రజలు, లాయర్లు, ఆటో సంఘాలు, టైలర్లు, వర్తకులు కూడా పోరాడుతున్నారన్నారు. ఈ విధంగా 4 నియోజకవర్గాల్లో మదనపల్లి జిల్లా చేయాలి అని నిరసనలు, సభలు, సమావేశాలు, ర్యాలీలు చేస్తున్న ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదన్నారు. జాతీయ గీతాన్ని రవీంద్రనాథ్ టాగూర్ బెంగాలీ నుంచి ఆంగ్ల భాషలోకి అనువాదం చేసి జాతీయ గీతానికి లయ కట్టిన ప్రదేశాన్ని ఈ ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందన్నారు. అన్ని మౌలిక సదుపాయాలు కలిగి ఉన్న మదనపల్లి చుట్టుపక్కల వున్న తంబళ్లపల్లె నియోజకవర్గం, పీలేరు, పుంగనూరు నియోజకవర్గం వారికి చేరువలో ఉంది కాబట్టి పాలకులు ప్రజలకు అనుకూలంగా వున్న మదనపల్లిని జిల్లా చేయాలని డిమాండ్ చేశారు. అన్నివిధాలుగా ఎల్లప్పుడూ అనుకూలంగా వాతావరణం వున్న మదనపల్లె జిల్లాకు సరైన ప్రదేశం అని అన్నారు. మదనపల్లి నియోజకవర్గం ప్రజల దైవం అయిన సీటీఎం నలవీర గంగా భవాని అమ్మను తమ మొర ఆలకించి ప్రభుత్వ మనసు మార్చి మదనపల్లి జిల్లాను చేయాలి అని మదనపల్లి జిల్లా సాధన జేఏసీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీలు, కుల సంఘాలు నాయకులు పాల్గొన్నారు.



# విశ్వబ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించాలి

**పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌కి వినతిపత్రం అందించిన దార్ల కుమారి లక్ష్మి**

**రాజోలు (జనస్వరం) :** రాజోలు నియోజకవర్గంలో పర్యటిస్తున్న జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌కి విశ్వబ్రాహ్మణుల తరఫున వినతి పత్రం అందజేసిన రాజోలు జనసేన పార్టీ ఎంపిటీసీ దార్ల కుమారి లక్ష్మి, చినబాబు. అనాదిగా చేతి వృత్తులపై ఆధారపడిన విశ్వబ్రాహ్మణులు కార్పొరేట్ వ్యవస్థల రాకతో జీవనోపాధి కోల్పోయారని వారికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నా చేదోడు పథకం లో అవకాశం కల్పించాలని కోరడంతో పాటు విశ్వబ్రాహ్మణుల సమస్యలన్నిటినీ కూడా మనోహర్‌కి వివరించి చెప్పారు. న్యాయబద్ధమైన విశ్వబ్రాహ్మణుల సమస్యలను అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి విశ్వబ్రాహ్మణులకు న్యాయం చేకూరేలా జనసేన పార్టీ కృషి చేస్తుందని మనోహర్ హామీ ఇచ్చారు. విశ్వబ్రాహ్మణులు కులవృత్తులు లేక ఆర్థిక ఇబ్బందులు గురించి వివరిస్తూ రాష్ట్రంలో విశ్వబ్రాహ్మణులు వివిధ వృత్తులలో 20 లక్షల మంది జనాభా కలిగి ఉన్నారు. వీరికి ప్రధానంగా సమాజంలో ఐదు (5) చేతివృత్తులు ఉన్నాయి. (1) కమ్మరం (2) వడ్రంగి (3) కంచరం (4) శిల్పం (5) స్వర్ణకార

1. కమ్మరం : గునపం, కత్తి, కొడవలి వంటి వ్యవసాయ పనిముట్లు తయారు చేస్తారు.
2. వడ్రంగులు : కుర్చీలు, టేబుల్స్, మంచం, బీరువాలు, గుమ్మాలు, కిటికీలు తయారు చేయువారు.
3. కంచరం : బిందెలు, పళ్ళాలు, చెంబు, గ్లాసులు, దేవాలయాలలోని విగ్రహాలు, మకర తోరణాలు, ధ్వజస్తంభానికి తొడుగులు మొదలైనవి తయారు చేయువారు.



4. శిల్పులు : మీరు దేవాలయాలలోని రాతి కట్టడాలు, రాతి గోడలపై శిల్పాలు, గుడిలో పూజ విగ్రహాలు తయారు చేయువారు.
5. స్వర్ణకారులు : మాంగల్యం, చెవి దుద్దులు, ఉంగరాలు, గొలుసులు, నల్లపూసలు, వెండి సామాన్లు, పట్టీలు వగైరా తయారు చేయువారు.

ఈ ఐదు వృత్తుల వారు ప్రస్తుతం భారీ మిషనరీలు రావడం వలననూ, రెడీమేడ్ వస్తువులు తయారయ్యి పెద్ద షాపుల ద్వారా, మాల్స్ ద్వారా వ్యాపారం జరుగుట వలననూ చేతి వృత్తులు పూర్తిగా దెబ్బతిని, జీవనోపాధిని కోల్పోయి చాలా ఆర్థిక ఇబ్బందులు పడుచున్నారు.

కావున వెంటనే విశ్వబ్రాహ్మణుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి మమ్ములను ఆదుకోవాల్సిందిగా కోరుచున్నామన్నారు.

1. వివిధ చేతివృత్తుల వారికి (రజకులు, నాయీబ్రాహ్మణులు) ఇస్తున్న చేదోడు పథకం లో విశ్వబ్రాహ్మణులను కూడా చేర్చి పేద విశ్వ బ్రాహ్మణ కుటుంబాలకు రూ.10,000 చొప్పున ఆర్థిక సహాయం అందించవలసిందిగా కోరారు.
2. మంగళ సూత్రాలు కేవలం స్వర్ణకారులచే చేయించే విధంగా జీ.వో తీసుకు రావాల్సిందిగా కోరారు.
3. పాదయాత్ర సమయంలో జగన్ మోహన్ రెడ్డి విశ్వబ్రాహ్మణులకు ఎ.మ్మె.ల్సీ ఇస్తానని వాగ్దానం చేశారు. వారి పార్టీ అధికారంలోకి వచ్చి ఇప్పటికి మూడు సంవత్సరాలు అవుతున్నప్పటికీ మాకు ఎమ్మెల్సీ ఇవ్వలేదు. కావున వెంటనే విశ్వబ్రాహ్మణులకు ఎ.మ్మె.ల్సీ ఇప్పించ వలసిందిగా కోరారు.
4. దొంగ బంగారం కొన్నారని పోలీసులు స్వర్ణకారులపై అన్యాయంగా కేసులు మోపి విచక్షణా రహితంగా హింసిస్తున్నారు. కావున ఇందుకు సంబంధించిన జీవోలో మార్పులు తీసుకువచ్చి స్వర్ణకారులను చట్టపరంగా ఆదుకోవాల్సిందిగా కోరారు.
5. వడ్రంగి పని వారిపై ఫారెస్ట్ అధికారుల వేధింపులు లేకుండా ప్రత్యేక చట్టం తీసుకు రావాల్సిందిగా కోరారు.
6. రాజధానిలో విశ్వబ్రాహ్మణ భవన నిర్మాణానికి స్థలం కేటాయించి వలసిందిగా కోరారు.
7. రాష్ట్రంలో ప్రముఖ దేవాలయాలలో విశ్వబ్రాహ్మణులకు ట్రస్ట్ బోర్డు మెంబర్స్‌గా అవకాశం కల్పించవలసిందిగా కోరారు.
8. రాష్ట్రంలో ప్రతి గ్రామ, పట్టణాల్లో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయాల నిర్మాణానికి స్థలం కేటాయించి వలసిందిగా కోరారు.

## జనసైనికుడికి ఆర్థిక సాయం



**మంగళగిరి, (జనస్వరం) :** తాడేపల్లి మండలం ఉండవల్లి గ్రామంలో అంగు లూరి దుర్గారావు అనే జనసైనికుడు ఆరోగ్యరీత్యా విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న జనసేన పార్టీ చేనేత వికాస విభాగం చైర్మన్, మంగళగిరి నియోజకవర్గ ఇంఛార్జ్ శ్రీ చిల్లపల్లి శ్రీనివాస్ రావు జనసైనికున్ని పరామర్శించి వారికి 10.000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర ఐటీ విభాగం సభ్యులు చవాకుల కోటేష్ బాబు, తాడేపల్లి మండల అధ్య క్షులు సామల నాగేశ్వరావు, (ఎస్ఎన్ఆర్) జనసైనికులు ఠాగూర్, చైతన్య, షఫీ, చంద్ర, పాల్గొన్నారు.

## జనసైనికుడికి క్రియాశీలక ఇన్సూరెన్స్



**రాజోలు (జనస్వరం) :** మత్స్యకార అభ్యున్నతి యాత్రలో భాగంగా రాజోలు నియోజకవర్గం చింతలపల్లి గ్రామంకు చెందిన క్రియాశీలక కార్యకర్త సోమిశెట్టి శ్రీను ప్రమాదవశాత్తు గాయపడ్డాడు. అతన్ని పరామర్శించి జనసేన పార్టీ తరపున వర్తించే మెడికల్ ఇన్సూరెన్స్ చెక్కు ను 50,000 పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్, జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ రాజోలు వైస్ ఎంపీపీ ఇంటిపల్లి ఆనందరాజు చేతులమీదుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మలికిపురం మండలం ఎంపీపీ మేడిచర్ల సత్యవాణి, రాజోలు జనసేన పార్టీ మండల అధ్యక్షుడు సూరి శెట్టి శ్రీను, గడ్డం మహాలక్ష్మి ప్రసాద్, పినిశెట్టి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ

**రంపచోడవరం (జనస్వరం) :** నియోజకవర్గం అడ్డతీగల మండలం డొక్కపాలెం గ్రామంలో ఇటీవల మద్ది గడ్డ రిజర్వాయర్ లో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు జర్త బాలరెడ్డి అనే యువకుడు మృతిచెందాడు. వారి కుటుంబాన్ని జనసేన పార్టీ తూర్పు గోదావరి జిల్లా ఉపాధ్యక్షురాలు సుంకర కృష్ణవేణి, అడ్డతీగల మండలం జనసేన పార్టీ నాయకులు, వైరామవరం మండలం జనసేన నాయకులు డొక్క పాలెం గ్రామంలో తల్లి జర్త లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. జర్త లక్ష్మి భర్త ఇదివరకే మరణించారు. కళ్లు కూడా



కనిపించని వృద్ధాప్యంలో ఉన్న తండ్రిని కూడా ఆమె సాకుతూ కష్టాలు పడుతున్నారు. సుంకర కృష్ణవేణి చేతుల మీదగా జనసైనికులు 50 కేజీల బియ్యం నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా సుంకర కృష్ణవేణి మాట్లాడుతూ ఆపదలో ఉన్న వాళ్లకి ఎప్పుడు జనసేన పార్టీ అండగా ఉంటుందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గిరిపుత్రులైన వారి కుటుంబాన్ని ఆదుకోవాలని తక్షణమే ఎక్స్గ్రేషియా ప్రకటించాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేయడం జరిగింది. అడ్డతీగల మండలంలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎవరు ఎటువంటి ఇబ్బంది పడిన పార్టీ అండగా ఉంటుందని జనసేన పార్టీని మరింత బలోపేతం చేయాలని ప్రతి ఒక్కరికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల మండలం జనసేన యువ నాయకులు కుప్పాల జయరామ్, చోళ్ళ కృష్ణారెడ్డి, కర్ర నరసయ్య, వీరేంద్ర, అచ్చమ్మ నాగమణి, వైరామవరం మండలం పల్లాల కృష్ణారెడ్డి, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు స్తంభాలను తొలగించాలి



**గుంతకల్లు, (జనస్వరం) :** గుంతకల్లు పట్టణం వాల్మీకి నగర్ లో అత్యంత ప్రమాదకరంగా కరెంటు స్తంభాలు మరియు ఎలక్ట్రికల్ సర్వీస్ వైర్లు ఇంటి పైన వెళుతున్నాయి వాటిని సురక్షితంగా పక్కకు మార్చాలని ఏడీఈకి అనంతపురం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి వాసగిరి మణికంఠ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వాసగిరి మణికంఠ ఏడీఈతో మాట్లాడుతూ గుంతకల్ పట్టణం ఎస్ఎన్ పేట్, వాల్మీకి నగర్ జనావాసం ఎక్కువగా ఉండే ప్రాంతము నందు కరెంటు స్తంభాలు ఒకవైపుకు ఒరిగి, ఎలక్ట్రికల్ సర్వీస్ వైర్ లు ఇంటి పైనుండే వెళుతూ అత్యంత ప్రమాదకరంగా మారి ప్రాణనష్టం కలిగించే విధంగా ఉన్నాయి. మహిళలు, చిన్నపిల్లలు ప్రమాదకరంగా మారిన కరెంటు స్తంభాలు, వైర్ల వల్ల వారి ఇంటిపై కూడా వెళ్లడానికి వీలులేకుండా పోయింది. గతంలో ఆ సర్వీస్ వైర్లను మార్చడానికి మీ ఎలక్ట్రికల్ శాఖ సిబ్బంది కొన్ని కొత్త కరెంటు స్తంభాలను కూడా ఏర్పాటు చేశారు. కానీ ఆ ఎలక్ట్రికల్ వైర్లను సురక్షితంగా కొత్త స్తంభాలపై మార్చడానికి చాలా నెలలుగా అలసత్వం జరుగుతుంది కావున ఆ కాలనీవాసులపై దయవుంచి వెంటనే సమస్యను పరిష్కరించవలసిందిగా జనసేన పార్టీ తరపున విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ మండలం జనసేన పార్టీ పార్టీ అధ్యక్షుడు కురువ పురుషోత్తం, 13 వ వార్డు ఇంఛార్జ్ బండి శేఖర్, ఎస్.కృష్ణ, పాండు కుమార్, రమేష్ రాజ్, ఆటో రామకృష్ణ, సంసన్ రాజ్, ప్రకాష్ నిస్వార్థ జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలులో జనసేనపార్టీ జిల్లా సమీక్షా సమావేశం

**ఒంగోలు (జనస్వరం) :** పేర్నమిట్ట లోని హరిప్రియ కన్వెన్షన్ హాల్ లో సంతనూతలపాడు నియోజకవర్గ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ సామాన్యులు ఇబ్బంది పడుతూ రోడ్లు వెయ్యండి అంటే రోడ్లు వెయ్యలేని ప్రభుత్వం ఎయిర్పోర్ట్ లు కడతాను అనటం ఎంత వరకు సాధ్యమో ఆలోచించుకోవాలన్నారు. పరిశ్రమలు ఆహ్వానించి ఉపాధి కల్పించలేని ముఖ్యమంత్రి పల్లెకారుల జీవనధారం కూడా లాగేసుకొని వారికీ తీవ్ర అన్యాయం చేస్తున్నాడని ఇప్పటికైనా కళ్ళు తెరవకపోతే ప్రజలే బుద్ధి చెప్తారు అని తెలియచేసారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ప్రజలు అందరూ బాధితులుగా రోడ్ల పైనే వున్నారు అని, ఎప్పుడు ఇలాంటి అనాలోచిత నిర్ణయాలు తీసుకొని ఏ వర్గం ప్రజల్ని పీడిస్తారో తెలియక బయపడుతున్నారు. అని పెద్ద కొడుకుగా వుంటాను అని చెప్పిన ముఖ్యమంత్రి ధరలు, పన్నులు పెంచి ఆస్థి లాగేసుకుంటున్నాడు అని ఏద్దేవా చేసారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెదపూడి విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత వైసీపీ పాలనలో ప్రజలు ఎన్నుకున్న ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు కాకుండా అడ్డదారిలో అధికారం ఛేజిక్కించుకున్న సజ్జల రామక్రిష్ణ రెడ్డి పరిపాలిస్తున్నాడన్నారు. దేశంలో, రాష్ట్రంలో గతంలో ఏ ముఖ్యమంత్రికి లేని అంత మంది సలహాదారులుని నియమించుకొని కూడా ఇలాంటి నిరాశజనక పాలన జగన్ కొనసాగిస్తున్నాడని విమర్శించారు. ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తుందన్నారు. ఇలాంటి అరాచకాల్ని అరికట్టాలి అంటే పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని స్వాగతించాలని అప్పుల్లో కూరుకుపోతున్న ఆంధ్రప్రదేశ్ ని కాపడటం కేవలం కళ్యాణ్‌తోనే సాధ్యమన్నారు. రాష్ట్రములో శాంతి భద్రతలు దెబ్బతిన్నాయని రక్షణ వ్యవస్థ వైసీపీ పార్టీకి కొమ్ముకాస్తుంది అని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రకాశం జిల్లా సీనియర్ నాయకులు కందుకూరు బాబు మాట్లాడుతూ సంతనూతలపాడు నియోజకవర్గంలో జనసేన పార్టీని బలోపేతం చెయ్యాలి అని అధికార పక్షం దాడులు ధీటుగా ఎదుర్కోవాలని కొత్తగా నియమించిన నాయకులు పార్టీ కోసం నిరంతరం శ్రమించి 2024 లో జనసేన అధికారమే లక్ష్యంగా పని చెయ్యాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ఒంగోలు నగర జనసేన పార్టీ అధ్యక్షులు మలగా రమేష్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాంబాబు, కళ్యాణ్ ముత్యాల, రాయని రమేష్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శులు పెంట్యాల కోటి, అరుణ రాయపాటి, చీమకుర్తి మండల అధ్యక్షులు శివ ప్రసాద్, నాగులుప్పలపాడు మండల అధ్యక్షులు భూపతి మురళి, మద్దిపాడు మండల జనసేన నాయకులు బాల సుబ్రహ్మణ్యం, తదితర జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

